303402

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS



ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణా స్త్రీల ఆరోగ్యానికి
బాలప్రాశ పిల్లల టానిక్కు
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం ప్రైవేటు లిమిటెడ్
100, డి.ఎన్.రోడ్, మదరాసు-17

ఉదయం *** విజయవాడ సోమవారం 26-10-1970 Regd. H. No. 606 THE ANDHRA PAIRIKA సంపుట 57 సంచిక 202 6 పుటలు 12 పైసలు

పాక్‌కు అమెరికా ఆయుధాల సప్లయివల్ల భారత్‌కు ప్రమాదం

న్యూయార్క్ టెలివిజన్ గోష్ఠిలో ఇందిరాగాంధీ స్పష్టీకరణ

ఆ ఆయుధాల వినియోగం భారత్ పైన జరగడం నిస్సందేహమని వివరణ

న్యూయార్క్, అక్టోబర్ 25 :

పాకిస్తానుకు అమెరికా ఆయుధాల విక్రయం ల్ల భారత ప్రజలకు తీవ్ర మనస్తాపం కలుగుతుందనీ, అందుకు అది తగిన కారణమనీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఇక్కడి న్యూస్ట్రిప్ చేశారు.

ఎన్. బి. సి. ఏర్పాటు చేసిన ఒక టెలివిజన్ వార్తా కార్యక్రమంలో పిల్గొంటూ శ్రీమతి గాంధి ఈ సంగతి స్పష్టం చేశారు. పత్రికా విలేఖరుల బృందం ఒకటి ఆమెను ప్రశ్నల వర్షంలో ముంచింది. ఈ కార్యక్రమాన్ని నిన్న సాయంత్రమే వేసినదీ. అయితే భారత దేశం పరిస్థితి నేరనీ ఆమె అన్నారు. భారత సరిహద్దులలో సైనికులు 20 డివిజనులలోపు దూరంలో శత్రు సైనికులను ఎదుర్కొనవలసి వస్తోందని శ్రీమతి గాంధి తెల్పారు.

పెద్ద ప్రశ్నలలో కొంత అజ్ఞానం వ్యక్తమైనప్పటికీ ప్రధాన మంత్రి చాలా ప్రశ్నలకు సమాధానం చెప్పారు. శ్రీమతి గాంధి తమ తండ్రికి వారసురాలుగా 1946 నుంచి ప్రధాన మంత్రిగా ఉన్నారని సమావేశకర్త పలికిన పరిచయ వాక్యాలే ఇందుకు ఒక ఉదాహరణ. కాశ్మీర్ సమస్యపై భారత దేశం చర్చలు జరుపుదని భారత రాయబారి కార్యాలయం ప్రకటించినట్లుగా ఒక విలేఖరి తెల్పారు. అది యదార్థం కాదు. జమ్ము, కాశ్మీర్ నుంచి సైన్యాల ఉప సంహరణకు భారత పాకిస్తాన్ దేశాలు చర్చలు జరపాలని అధ్యక్షుడు శ్రీ యాహ్యాఖాన్ పెడిన పాత పాటను ఆ ప్రకటన ప్రత్యుత్తరం మాత్రమే.

పాకిస్తాన్‌తో అన్ని సమస్యలు చర్చించడానికి భారత దేశం సుముఖంగా ఉన్నదనీ, ఆ దేశంతో స్నేహంగా ఉండాలని కోరుతున్నదనీ, స్నేహం అనేది దాని అంతట అది మంచిది కాదనేమే కాక, భారత ఉపఖండాని కంతకు ఉపకరించ గలదనీ శ్రీమతి గాంధి విశదం చేశారు.

"శత్రు భావాన్ని తగ్గించుకొనడం ఉత్తమ మార్గమని భారతదేశం అభిప్రాయపడుతున్నది. నేరుగా జటిల సమస్యల పరిష్కారానికి పూనుకొనడం వల్ల ఇది సాధ్యం కాదు. ఒక్కొక్క అడుగు వేస్తేనే ముందుకు వెళ్లే వీలు ఉంటుంది" అని కూడా ఆమె అన్నారు.

వియత్నాం విషయం మాట్లాడుతూ, విదేశీ సైన్యాలన్నీ వైదొలగాలని భారతదేశం ఎల్లప్పుడూ అంటోందని శ్రీమతి గాంధి తెల్పారు. ఒలీయుపైన రాజ్యంకనుకు అమెరికా యేముందు ఆపనిచేసి ఆదర్శ ప్రాయంగా వ్యవహరించాలని, అది పారిస్ చర్చలకు తోడ్పడ గలదనీ భారతదేశం భావిస్తోందన్నారు.

తన సైన్యాల నన్నిటినీ ఉపసంహరించాలని అమెరికా స్వయంగా తంపెట్టిన విషయం ఆమె పేర్కొన్నారు.

అమెరికా సైనిక దళాలన్నిటినీ ఉపసంహరించినట్లయితే దక్షిణ వియత్నాం ప్రభుత్వం పడిపోదా అని ప్రశ్నించగా శ్రీమతి గాంధి ఇలా అన్నారు. "ఏరోక దేశంలో దేనినైనా మీరు మద్దతు ఇచ్చి నిలుపగలరు? ఏనాటికైనా చరిత్ర శక్తులు వాటిమార్గాన్ని అనుసరించవలసిందే. పనం ఈ దోరణులను మార్చజాలం. ఒక ప్రాంతం ప్రజలు ఏమైనా చేయదలిస్తే, నిజంగా మీరు నివారించలేరు.

వియత్నాం సమస్యతో సంబంధంకల అన్ని పక్షాలవారితోను భారతదేశం సమలోచనలు జరుపుతూనే ఉన్న అమెరికా తరపున ఎలాంటి ప్రత్యేక సందేశంగాని, ప్రత్యేక ప్రతిపాదనలు గాని హనోయ్‌కి పంపలేదని ప్రధానమంత్రి తెల్పారు.

అగ్రరాజ్యాల ఆధిపత్యంవల్ల ప్రపంచానికి ప్రమాదం కలదని ప్రధానమంత్రి అంగీకరించారు. అయితే తమ విదేశాలపై అది నుంతనాలు జరిపి, పరిష్కారానికి రాజూడదని తాము భావించడం లేదని ఆమె చెప్పారు.

గాంధిని ప్రశ్నించారు.

గతంలో అమెరికా నుంచి కొన్ని విడి భాగాలు సహా భారత దేశం విదేశాల నుంచి ఆయుధాల కొనుగోలు చేసిన మాట వాస్తవమేనని. అయితే భారత దేశం పరిస్థితి వేరనీ ఆమె అన్నారు. భారత సరిహద్దులలో సైనికులు 20 డివిజనులలోపు దూరంలో శత్రు సైనికులను ఎదుర్కొనవలసి వస్తోందని శ్రీమతి గాంధి తెల్పారు.

పెద్ద ప్రశ్నలలో కొంత అజ్ఞానం వ్యక్తమైనప్పటికీ ప్రధాన మంత్రి చాలా ప్రశ్నలకు సమాధానం చెప్పారు. శ్రీమతి గాంధి తమ తండ్రికి వారసురాలుగా 1946 నుంచి ప్రధాన మంత్రిగా ఉన్నారని సమావేశకర్త పలికిన పరిచయ వాక్యాలే ఇందుకు ఒక ఉదాహరణ. కాశ్మీర్ సమస్యపై భారత దేశం చర్చలు జరుపుదని భారత రాయబారి కార్యాలయం ప్రకటించినట్లుగా ఒక విలేఖరి తెల్పారు. అది యదార్థం కాదు. జమ్ము, కాశ్మీర్ నుంచి సైన్యాల ఉప సంహరణకు భారత పాకిస్తాన్ దేశాలు చర్చలు జరపాలని అధ్యక్షుడు శ్రీ యాహ్యాఖాన్ పెడిన పాత పాటను ఆ ప్రకటన ప్రత్యుత్తరం మాత్రమే.

పాకిస్తాన్‌తో అన్ని సమస్యలు చర్చించడానికి భారత దేశం సుముఖంగా ఉన్నదనీ, ఆ దేశంతో స్నేహంగా ఉండాలని కోరుతున్నదనీ, స్నేహం అనేది దాని అంతట అది మంచిది కాదనేమే కాక, భారత ఉపఖండాని కంతకు ఉపకరించ గలదనీ శ్రీమతి గాంధి విశదం చేశారు.

"శత్రు భావాన్ని తగ్గించుకొనడం ఉత్తమ మార్గమని భారతదేశం అభిప్రాయపడుతున్నది. నేరుగా జటిల సమస్యల పరిష్కారానికి పూనుకొనడం వల్ల ఇది సాధ్యం కాదు. ఒక్కొక్క అడుగు వేస్తేనే ముందుకు వెళ్లే వీలు ఉంటుంది" అని కూడా ఆమె అన్నారు.

వియత్నాం విషయం మాట్లాడుతూ, విదేశీ సైన్యాలన్నీ వైదొలగాలని భారతదేశం ఎల్లప్పుడూ అంటోందని శ్రీమతి గాంధి తెల్పారు. ఒలీయుపైన రాజ్యంకనుకు అమెరికా యేముందు ఆపనిచేసి ఆదర్శ ప్రాయంగా వ్యవహరించాలని, అది పారిస్ చర్చలకు తోడ్పడ గలదనీ భారతదేశం భావిస్తోందన్నారు.

తన సైన్యాల నన్నిటినీ ఉపసంహరించాలని అమెరికా స్వయంగా తంపెట్టిన విషయం ఆమె పేర్కొన్నారు.

అమెరికా సైనిక దళాలన్నిటినీ ఉపసంహరించినట్లయితే దక్షిణ వియత్నాం ప్రభుత్వం పడిపోదా అని ప్రశ్నించగా శ్రీమతి గాంధి ఇలా అన్నారు. "ఏరోక దేశంలో దేనినైనా మీరు మద్దతు ఇచ్చి నిలుపగలరు? ఏనాటికైనా చరిత్ర శక్తులు వాటిమార్గాన్ని అనుసరించవలసిందే. పనం ఈ దోరణులను మార్చజాలం. ఒక ప్రాంతం ప్రజలు ఏమైనా చేయదలిస్తే, నిజంగా మీరు నివారించలేరు.

వియత్నాం సమస్యతో సంబంధంకల అన్ని పక్షాలవారితోను భారతదేశం సమలోచనలు జరుపుతూనే ఉన్న అమెరికా తరపున ఎలాంటి ప్రత్యేక సందేశంగాని, ప్రత్యేక ప్రతిపాదనలు గాని హనోయ్‌కి పంపలేదని ప్రధానమంత్రి తెల్పారు.

అగ్రరాజ్యాల ఆధిపత్యంవల్ల ప్రపంచానికి ప్రమాదం కలదని ప్రధానమంత్రి అంగీకరించారు. అయితే తమ విదేశాలపై అది నుంతనాలు జరిపి, పరిష్కారానికి రాజూడదని తాము భావించడం లేదని ఆమె చెప్పారు.

తిరువేంద్రం మున్సిపాలిటీ

ఎన్నికల్లో పాత కాంగ్రెస్ ఆధిక్యత

తిరువేంద్రం, అక్టోబర్ 25 : తిరువేంద్రం పురపాలక సంఘానికి గల 46 సీట్లకు శుక్రవారం జరిగిన ఎన్నికలలో ఏ ఒక్క పార్టికి పూర్తి మెజారిటీ రాలేదు. అయితే కేరళలో అధికారంలో వున్న యునైటెడ్ ఫ్రంట్, దానిని బలపరచే కొత్త కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల బ్యుందం లేకుండా పోటీచేసి మొత్తం 24 సీట్లు గెలుచుకున్నాయి. ఆ విధంగా వానికి మెజారిటీ వచ్చింది.

ఈ ఎన్నికలలో ఒక విశేషం కొత్త కాంగ్రెస్, యునైటెడ్ ఫ్రంట్ పార్టీల మధ్య సీట్లకోసం పోటీపడకపోవడం. యునైటెడ్ ఫ్రంట్ పార్టీలమధ్య కూడా పోరుగా పోటీలు జరగడం.

కొత్త కాంగ్రెస్ పార్టీ 32 మందిని పోటీ పెట్టి, ఇద్దరు ఇండిపెండెంట్లను బలపరచి చివరకు 12 సీట్లు గెలుచుంది. అందులో ఒకటి పోటీ లేకుండా సంపాదించింది. దాదాపు పాతిక సంఖ్యాబలం గల పార్టీ కూడా.

యునైటెడ్ ఫ్రంట్‌కు చెందిన పార్టీలలో సి. పి. ఐ. ఒకటి, పి. ఎస్. పి. ఏడు, ఆర్. ఎస్. పి. మూడు ముస్లిం లీగు ఒకటి గెలుచుకున్నాయి.

కాన్సర్వేటివ్ కమ్యూనిస్ట్ పార్టీ అధ్యర్థులు ఏర్పడిన పౌర సంఘం 42 మందిని పోటీ పెట్టి 17 సీట్లు గెలుచుంది.) అందులో సి. పి. ఎం. 10, ఎస్. ఎస్. పి. 1, ఇండిపెండెంట్లు ఆరుగురు గెలిచారు. పురపాలక సంఘంలో అధిక సంఖ్యాబలం కలిగిన పార్టీగా మార్క్సిస్టు కమ్యూనిస్ట్ పార్టీ వచ్చింది.

అన్ని పార్టీలలోకి సి. ఎస్. పి. పెద్దగా వోడి పోయింది అలాగే ఆర్. ఎస్. పి. కూడా. వ్యవస్థ కాంగ్రెస్ పోటీ చేయ లేదు.

శ్రీమతి గాంధి జెనీవా రాక

జెనీవా, అక్టోబర్ 25: విశ్వరాజ్యసమితి సర్వప్రతినిధి సభ 25 వ వార్షికోత్సవాలలో పాల్గొన్న అనంతరం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి న్యూయార్క్‌నుంచి అందుకే మీదుగా నేడిక్కడకు వచ్చారు.

రేపు ఉదయం కైరో మీదుగా ఆమె స్వదేశం తిరిగి వస్తారు.

శ్రీమతి గాంధి విచారం

వైట్ హౌస్ విందుకు హాజరుకానందుకు

విశ్వరాజ్యసమితి, అక్టోబరు 25 : అమెరికా వచ్చిన విదేశీ రాజ్యాధినేతలకు, ప్రభుత్వాధినేతలకు నిన్న రాత్రి వైట్‌హవుస్‌లో ఏర్పాటు చేయబడిన విందుకు హాజరు కాలేక పోయినందుకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్‌కు తమ విచారం తెలియజేశారు.

విందుకు ఆహ్వానం ఏ విధంగా వచ్చిందో, శ్రీమతి గాంధి కూడా తమ విచారాన్ని అదేవిధంగానే తెలియజేశారు. భారత్ దేశంలోని అమెరికా రాయబారి శ్రీ కెన్నెత్ కీటింగ్ ఈ ఆహ్వానాన్ని మూజువాణిగా, యదాతథంగా శ్రీమతి గాంధికి అందజేశారు. శ్రీమతిగాంధి విచారాన్ని మూజువాణిగా వైట్ హవుస్‌కు తెలియజేయవలసిందని భారత రాయబారి శ్రీ ఎల్. కె. జాషు ఆదేశించడం జరిగింది. ఆమె శనివారం సాయంత్రం న్యూయార్క్ నుంచి బయలుదేరారు.

చాలామంది రాజ్యాధినేతలు, ప్రభుత్వాధినేతలు విందుకు హాజరయ్యారు. అయితే శ్రీమతి గాంధి మాదిరిగా, టాంజానియా అధ్యక్షుడు శ్రీ నైరెరె, జాంబియా అధ్యక్షుడు శ్రీ కెన్నెత్ కవుండా నేపాల్ పటువుల ప్రముఖులు న్యూయార్క్‌నుంచి బయలుదేరారు.

సమితి ప్రధాన కార్యదర్శి ఊతాంట్‌ను, నర్వే ప్రతినిధి సభ అధ్యక్షుడు శ్రీ ఎడ్వర్డ్ హాంబ్రోను కూడా అధ్యక్షుడు శ్రీనిక్సన్ ఆహ్వానించారు.

శ్రీ నిక్సన్ విందు ఇచ్చినట్లు వైట్ హవుస్ ప్రకటించిన మర్నాడు సమితిలోని అమెరికా రాయబారి శ్రీ చార్లెస్‌యాన్స్ సమితి వార్షికోత్సవం సందర్భంగా శనివారం రాత్రి ఉథాంట్ న్యూయార్క్‌లో సంగీత కచేరీ ఏర్పాటు చేసిన విషయం పట్టించుకోకుండా మూజువాణిగా ఈ ఆహ్వానాలు అందజేశారు.

తాము విందుకు హాజరు కాలేకపోయిన ఉథాంట్, శ్రీ హాంబ్రో మర్యాదగా శ్రీ నిక్సన్‌కు తెలియజేశారు.



రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి యిటీవల విజ్ఞాన భవన్‌లో అణు ధార్మిక సమం ద్వితీయ వార్షిక మహాసభకు ప్రారంభోత్సవం జరిపారు. ఎక్కడ వున్నవారు డాక్టర్ సారాభాయి.

కాశ్మీర్‌పై భారత్‌ను వత్తిడి చేసేందుకే ఆయుధాలు

అమెరికా ఆయుధాల వినియోగంపై న్యూయార్క్ టైమ్సు పత్రికలో పాకిస్తాన్ స్పష్టీకరణ

న్యూయార్క్, అక్టోబరు 25 : కాశ్మీర్ సమస్యపై పరిష్కారానికి రావలసిందిగా భారత్‌ను "బలవంతంగా;; ఒప్పించేందుకు అమెరికా ఆయుధాలను పాకిస్తాన్ వినియోగించుకోనున్నట్లు, ఇక్కడ పాకిస్తాన్ రాయబార కార్యాలయం న్యూయార్క్ టైమ్సు పత్రికకు వ్రాసిన ఒక లేఖలో స్పష్టం చేసింది.

ఈ లేఖ నిర్మొహమాటం దోరణి ఇక్కడ కొందరు పరిశీలకులకు ఆశ్చర్యం కలిగించింది. ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి, అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ విలియం రోజర్స్‌లో మొన్నరాత్రి చర్చలు జరిపినప్పుడు పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల విక్రయం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సరఫరా చేయడం వల్ల భారత—అమెరికా సంబంధాలు దెబ్బతినడం తథ్యమనీ, పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాలు ఏర్పాటు చేసుకోడానికి భారత్ జరిపే కృషికి అంతరాయం కల్గుతుందనీ, 1965లో మాదిరిగా అయుధాలను భారత్‌పై ప్రయోగించవలసిందిగా పాకిస్తాన్‌ను ప్రోత్సహించినట్లుగా కూడా కనుపడుతుందనీ శ్రీమతి గాంధి శ్రీ రోజర్స్‌కు చెప్పినట్లు తెలిసింది. పాకిస్తాన్‌ను చైనా స్నేహం దూరం చేయడానికే తాము ఈ ఆయుధాలు సరఫరా చేసినట్లు శ్రీ రోజర్స్ శ్రీమతి గాంధికి సంజాయిషీ చెప్పారు. అయితే పాకిస్తాన్ రాయబారి కార్యాలయం నిన్న న్యూయార్క్ టైమ్సు పత్రికకు వ్రాసిన లేఖ ఈ సంజాయిషీని అర్థరహితం చేసింది.

శ్రీమతి గాంధి—శ్రీ రోజర్స్ సమావేశం హోటల్ కార్లైల్‌లో జరిగింది.

దరిమిలా భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న ఉదయం శ్రీ రోజర్స్‌తో సంతనాలు జరిపారు.

నిన్న న్యూయార్క్ టైమ్సులో ప్రచురితమైన పాకిస్తాన్ రాయబారి కార్యాలయం సమాచార విభాగం లేఖ కాశ్మీర్, జునాగడ్ మొదలైన సమస్యలను గూర్చి, అణ్వాయుధాల దేశం బలప్రయోగం గూర్చి, అణ్వాయుధాల తయారీ కోసం భారత్ సన్నాహాలను గూర్చి పాత పాటే పాడింది. ఒక దుష్ట పొరుగు దేశం నుంచి ఆత్మరక్షణ చేసుకొనడానికి ప్రయత్నిస్తున్న చిన్న, పేదదేశంగా పాకిస్తాన్‌ను ఆ లేఖ చిత్రించింది.

"ఆయుధాలు కొన్నా, కొనకపోయినా, కాశ్మీర్, తదితర అపరిష్కృత సమస్యలను గూర్చి అర్థవంతమైన సంతనాలు జరుపవలసిందిగా మేము భారత్‌ను బలవంతం చేసే స్థితిలోలేము. అయితే అమెరికా సంయుక్త రాజ్యాల హామీతో ఇప్పటికైనా చేయగలుగవచ్చు.;; అని పేర్కొని ఆ లేఖ అసలు విషయం బయట పెట్టింది.

కమ్యూనిజాన్ని నిరోధించేందుకే పాకిస్తాన్‌కు తాము ఆయుధాలు ఇస్తున్నట్లు గతంలో అమెరికా వాదిస్తూ వచ్చేది. ఇప్పుడు అలాకాక 1965లో మాదిరిగా భారత్‌పై ప్రయోగించాలన్న కోరికతోనే పాకిస్తాన్ ఆయుధాలు అడుగుతున్నదని పూర్తిగా తెలిసే అమెరికా

చరణ్ సింగ్ హైదరాబాద్ రాక

హైదరాబాద్, అక్టోబర్ 25: భారతీయ క్రాంతిదల్ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్, పార్టీ కార్యవర్గ సభ్యులు హైదరాబాద్‌కు ఈ నెల 26 వ తేదీన వస్తున్నారు.

ప్రధాని శ్రీమతి గాంధీ స్వదేశానికి తిరుగు ప్రయాణం

న్యూయార్క్, అక్టోబర్ 25 : ప్రధాని శ్రీమతిఇందిరాగాంధి, తన సహచర బృందంతో కలిసి గతరాత్రి న్యూయార్కునుంచి ఎయిర్ ఇండియా విమానంలో న్యూఢిల్లీకానికి బయలుదేరి వెళ్లారు. జెనీవా, కయిరో మీదుగా మంగళవారానికి ఢిల్లీ చేరతారు.

ఆమె జెనీవాలో ఒకరోజు విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత కయిరో వెడతారు. అక్కడ ఆరుగంటలసేపు వుంటారు. ఆరబ్ నాయకులతో సమాలోచనలు జరుపుతారు. సోమవారం రాత్రి కయిరోనుంచి ఢిల్లీకి బయలుదేరతారు.

రాజకీయంగా ఇందిరాగాంధి ప్రస్తుత స్థితి

శ్రీ కమలాపతి త్రిపాఠీ వివరణ

అస్సోం, అక్టోబరు 25: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని ఆమె మద్దతుదారులనుంచి విడదీసి, ఏకాకినిచేసి, చివరకు ఆమె తమపీద ఆధారపడేటట్టు చేయాలని మా పక్షంవారు ప్రయత్నిస్తున్నట్టు ఉత్తరప్రదేశ్ కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి నిన్న ఆరోపించారు.

తే మితవాద శక్తులు కొన్ని, ఆమె మద్దతుదారులలో అభిప్రాయభేదాలు కలిగించే కుయుక్తులు పన్నుతున్నవని కూడా అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవినుంచి తాను తప్పుకోవాలని కొందరు కేంద్ర నాయకులు కోరుతున్నట్లుగా జరుగుతున్న ప్రచారం కేవలం పత్రికల యజమానుల కుట్రవల్ల సాగుతున్నదని కూడా ఆయన అన్నారు.

8 . కాలం తరువాయి

బంగారం కొనడం, సినిమా థియేటర్లు నిర్మించడం, విపరీతమైన వడ్డీలకు డబ్బు అప్పు ఇవ్వడం కన్నా పరిశ్రమల్లో తమ ద్రవ్యాన్ని వెచ్చించడం ఉభయతారకం కానిదు. పరిశ్రమల శాఖ ఉద్యోగులు కూడా రాష్ట్రంలోను, ప్రపంచంలోను, పారిశ్రామిక రంగంలో జరుగుతున్న అభివృద్ధిని గమనించి తమ విజ్ఞానాన్ని వృద్ధి చేసుకోవాలి. రాష్ట్రమంలో పరిశ్రమల స్థాపనకు సర్వ విధాల తోడ్పడాలి. ఇప్పుడు మన దేశంలో ఉద్యోగులలో అట్టి నవనత్వం కనిపించడం లేదు అందుచేత వారి పద్ధతులు మార్చుకోవాలి. చిన్న పరిశ్రమలేవేక వేలు, లక్షల మందికి జీవనాధారాన్ని, వృత్తిని కల్పించగలవు. అందుకోసం అందరూ దోహదం చేయాలి.

ఆర్. టి. సి. సిబ్బందికి తాత్కాలిక సహాయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 25 : రెండు నర్సు, రోజువారీ కూలీపై పనిచేసే వారితో సహా ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది అందరికి 1970 మే 1 నుంచి అమలు జరిగే విధంగా తాత్కాలిక సహాయం మంజూరు చేశారు. రోడ్డురవాణా సంస్థలో మొత్తం 21 వేల మంది ఉద్యోగులున్నారు. ఈ తాత్కాలిక సహాయం చెల్లింపువల్ల వీటా 51.49 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది.

తాత్కాలిక సహాయం ఈ క్రింది ప్రాతిపదికపై మంజూరు చేశారు. నెలకు 90 రూపాయలలోపు జీతం వచ్చేవారికి 17 రూపాయలు, 90 నుంచి 150 రూపాయల వరకు జీతం వచ్చేవారికి 20 రూపాయలు, 150 నుంచి 210 రూపాయలవరకు జీతం వచ్చే వారికి 22 రూపాయలు, 210 నుంచి 400 వరకుజీతం వచ్చేవారికి 25 రూపాయలు, 400 పైన జీతం వచ్చే వారికి 30 రూపాయలు, ఆఫీసర్లకు 40 రూపాయలు.

1947 పారిశ్రామిక వివాదాల చట్టంలోని సెక్షన్ (2)(3) కింద ఒప్పందంపై సంతకాలు జరిగిన తేదీనుంచి 1971 అక్టోబర్ 31 వరకు (ఒక ఏడాది) పారిశ్రామిక శాంతి పరిరక్షణకు కార్మిక ప్రతినిధులతో సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది.

మహబూబాబాద్‌లోని ఆర్. టి. సి. జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగినవి. ఆర్. టి. సి. అధ్యక్షులు శ్రీ ఎస్. వి. అయ్యంగార్, డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్రీ ఎస్. ఎం. ఎం. ముస్తఫా సమక్షంలో ఈ ఒప్పందం కుదిరింది. సంస్థ తరపున జనరల్ మేనేజర్ శ్రీ కె. వి. ఎస్. సూర్యనారాయణ, శ్రీ ఎస్. ఆర్. కె. దాస్, కార్మికుల తరపున కార్మిక సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. పి. రంగారావు, శ్రీరాములు తదితరులు ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఆర్. టి. సి. సిబ్బంది వేతనాల స్కేళ్ల సవరణ సమస్యను పరిశీలించి, సిఫార్సులు చేసేందుకు 1970 సెప్టెంబర్ 18 న ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. 1370 మే నుంచి అమలు జరిగే ఈ తాత్కాలిక సహాయాన్ని సవరించే జీతపు స్కేలులో సర్దుబాటు చేస్తారు. 1971 అక్టోబర్ 31 లోపు వేతన సంఘం వేతనాల స్కేళ్ల సవరణపై తన తుది సిఫార్సులు ప్రకటించగలదని భావించబడుతున్నది. 1970 మే 1 నుంచి చెల్లించవలసిన తాత్కాలిక సహాయం బకాయిలను దీపావళిలోగా చెల్లిస్తారు.

రెండేళ్లపాటు రోజుకొక పరిశ్రమ నెలకొల్పాలి

ఆ విధంగా రాష్ట్రాన్ని సంపన్నం చేయాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 25: వచ్చే ఒకటి రెండేళ్ల పాటు రాష్ట్రంలో రోజుకొక పరిశ్రమ చొప్పున అవతరించాలని, ఆ రకంగా రాష్ట్రాన్ని సంపన్నం చేయాలని ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ఇవాళ సాయంత్రం హైదరాబాద్‌లో స్టాయిఫుల్ పరిశ్రమ స్థాపనకు ప్రారంభోత్సవం చేస్తూ పిలుపు ఇచ్చారు.

చిన్న పరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ మాధవరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇలా చెప్పారు: "రాష్ట్రంలో వ్యవసాయదారుల సంపదలో మిగులు వ్యయం వలని ఈ విధంగా పరిశ్రమలు స్థాపించడం కష్టం కాదు. సంపన్నులైన వ్యవసాయదారులు తమ డబ్బును బ్యాంకులలో దాచుకోవడం

మిగతా 5వ కాలంలో



ప్రకటన

యుడియన్ పార్టనర్ షిప్ అక్టు శెక్షను 72 ప్రకారం ప్రకటన

M/S లక్ష్మీప్రభ రైస్ వర్కింగ్ కంపెనీ కొల్లూరు, లోగడ భాగస్తులయిన బూర్లె వెంకట సీతారామయ్యగారి దత్తు కుమార్తె వెంకట నాగభూషణరావు తేది 17—1—68 న వ్యాపారమునుండి రిటైరు అయినందున తేది 17—1—68 నుండి సదరు లక్ష్మీప్రభ రైస్‌వర్కింగ్‌కంపెనీ కొల్లూరు వ్యాపారముతో గాని, లావాదేవీలతో గాని ఎట్టి సంబంధము లేదని యిందు మూలకముగా తెలియచేయడమయినది— బూర్లె వెంకటనాగభూషణరావు

1970–71 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టుకార్డుమీద యే పుష్పము పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోవు వత్సరం తెలుగు జిల్లాల ముఖ్య సమాచారములు అనగా వ్యాపారంలో లాభనష్టాలు, నష్టములో ప్రమోషన్ & ట్రాన్స్ఫరు, పిల్లల జననం, వివాహం, సుఖసంతోషాలుమరియు చెడు నక్షత్రాలకు శాంతిచేసుకొనవిధానములు రు. 1—25 లకే పంపెదము. పోస్టేజీ అదనం. ఒకదఫా చూచిన తృప్తిపొందగలరు.

Pt. DEVDUTT SHASTRI
RAJ JYOTSHI (A P M)
P.B. 86, PULLUNDUR CITY

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సాతో చికిత్సను పొందండి -శస్త్రచికిత్స అవసరములేదు!

DOL-327 TEL

తిరుమల తిరుపతి దేవస్థానములు—తిరుపతి

ఈ క్రింద వివరించిన ఉద్యోగమునకు తేదీ 20—11—1970 నాడు లేక అంతకుముందుగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టి. టి. దేవస్థానములు, తిరుపతివారికి చేరు పట్టు కావలసిన అర్హతగల వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇదివరకే ఉద్యోగమునందున్నా అభ్యర్థులు తమ అధికార్ల ద్వారా దరఖాస్తులు పంపుచూ, ముందుగా ఒక కాపీని, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరునకు పంపవచ్చును. కోరబడిన యెడల అభ్యర్థులు వారికి తరువాత తెలియజేయుబడగల స్థలమునందు తమ స్వంత ఖర్చుతో ఇంటర్వ్యూకు హాజరగుటకు సిద్ధముగా నుండవలెను. మరియు యెన్నుకొనబడిన అభ్యర్థి, యెన్నిక విషయము తెలియజేయబడగానే, ఉద్యోగములో చేరుటకు సిద్ధముగా నుండవలెను.

ఎస్. వి. ఓరియంటల్ కాలేజి, తిరుపతి:

తిరుపతి ఎస్. వి. సంగీత కళాశాల ఆవరణమునందు పురాణ కాలక్షేపం చేయుటకు పండితుడు కావలెను.

అర్హతలు: సంస్కృతమునందు తెలుగునందు మంచి పరిజ్ఞానము కలిగియుండుటూ శ్రావ్యమైన కంఠస్వరముతో పురాణ కాలక్షేపము చేయుటయందు అనుభవము ఉండవలెను. అనగా సంస్కృతమునందలి పురాణ శ్లోకములు శ్రావ్యముగా వల్లించి దాని భావమును తెలుగులో విశదీకరించుటకూ ఆందుకు సంబంధించిన అనేక ఉదాహరణలు వివిధ గ్రంథములనుండి శ్రోతలకు పండితులకు లేక పామరులకు ఆనంద దాయకముగా నుండునట్లు పురాణ కాలక్షేపము నడపగల సామర్థ్యము.

పారితోషికము: నెలకు రూ: 284/—

తిరుపతి తేది 20—10—1970 } ఎం చంద్రమౌళిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

సైన్యములో భాగమైన కమిషనులు

ఇండియన్ మిలిటరీ అకాడమీ, దెహరాడూన్ యందు 1972 జనవరినుండి జరుపబడు 52 వ కోర్సులో ప్రవేశములకై జరుపబడు పరీక్షలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషను ఆహమ్మదాబాదు, అలహాబాదు, బెంగుళూరు, భోపాల్, బొంబాయి, కలకత్తా, కటక్, ఢిల్లీ, హైదరాబాదు, జయపూరు, జమ్ము, మద్రాసు, నాగపూరు, పాటియాలా, పాట్నా, షిల్లాంగు, తిరువేంద్రం లలో 1971 ఏప్రిల్ 30 వ తేదీన ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తుంది.

కనీస విద్యార్హతలు: ఇంటర్మీడియేట్ లేక ఈ పరీక్షకు హాజరగుటకు గుర్తింపబడిన మరేదైన ఇతర అర్హత మరియు రాష్ట్ర ప్రభుత్వంచే ఉద్యోగమునకు అర్హతగలదిగా గుర్తింపబడిన మెట్రిక్యులేషన్ తర వాత కనీసం రెండు సంవత్సరాలు తక్కువగాని కోర్సు నందు పొందిన ఇంజినీరింగు డిప్లొమా. ఈ పరీక్షలకు హాజరైనట్టి యు లేక హాజరు కాబోవునట్టి అభ్యర్థులు దరఖాస్తులకు తాత్కాలికంగా అంగీకరించబడుదురు. అయితే అట్టి అభ్యర్థులు 1971 డిశంబరు 1 వ తేదీలోగా ఆ పరీక్షలో పాస్ అయినట్లు రుజువు చూపించవలెను.

ఎన్నిక: వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల సర్వీస్ సెలెక్షన్ బోర్డు సమక్షంలో ఇంటర్వ్యూకై హాజరు కావలెను.

దరఖాస్తు ఫారములు మరియు పూర్తి వివరములు సమీపమునందలి రిక్రూటింగ్ ఆఫీసు, మిలిటరీ రియా సుండియు మరియు నేవల్ ఏవియేషన్ హెడ్ క్వార్టర్స్ మరియు నేవల్ కేడెట్ కార్ప్స్ యూనిట్స్‌నుండియు ఉచితంగా పొందవచ్చును.

దరఖాస్తు ఫారాలు మరియు ఇతర పూర్తి వివరాలు, శక్రటరీ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ధౌల్పూర్ హౌస్, న్యూఢిల్లీ—11 వారికి రూ. 1/— మనియార్డరు చేసిగాని లేక కమిషన్ ఆఫీసులో కౌంటరువద్ద నగదుగా చెల్లించిగాని పొందవచ్చును. పోస్టల్ ఆర్డర్లు, చెక్కులు, లేక కరెన్సీ నోట్లు అంగీకరించబడవు. అభ్యర్థి తమ పేరుమీద "ఇండియన్ మిలిటరీ అకాడెమి ఎగ్జామినేషన్, ఏప్రిల్ 1971" అని వ్రాసి తన పేరును, పూర్తి పోస్టల్ చిరునామాను పెద్ద పెద్ద విడి అక్షరాలలో వ్రాయవలెను.

ఈ పరీక్షలకు పెండ్లికాని పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయుటకు అర్హులు.

ఆఖరు తేది: భారతదేశంలోని అభ్యర్థులనుండి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌చేత దరఖాస్తులు స్వీకరించబడు ఆఖరు తేది 7 డిశంబర్, 1970. విదేశాలలో, అండమాన్ & నికోబారు, లక్షదీవులు, మినికాయ్ & అమినీదివి దీవులలో నివసిస్తున్న అభ్యర్థుల దరఖాస్తులు స్వీకరించబడు ఆఖరు తేది 21 డిశంబర్ 1970.

ఇండియన్ మిలిటరీ అకాడెమీలో శిక్షణ ఉచితముగా గరపబడుతుంది. తల్లిదండ్రుల/సంరక్షకుని వెలసరి మొత్తం ఆదాయం రూ. 350/— లకు మించని కేడెట్‌కు ప్రభుత్వంనుంచి ఆర్థిక సహాయంకూడా మంజూరు చేయబడుతుంది.

davp 70/416

ప్రకటన

సూర్య ఎలక్ట్రికల్స్, మండపేట వారి Light House బల్బులకు, ట్యూబులకు తూర్పుగోదావరిజిల్లాకు డీలర్సుగా అపాయింటు చేయుచున్నందులకు ఆనందించుచున్నాం.

సాల్‌షిబ్రాటేర్స్ (ఇండియా)
యూసఫ్ మంజిల్, విజయవాడ—1

ప్రకటన

యుడియన్ పార్టనర్ షిప్ అక్టు శెక్షను 72 ప్రకారం ప్రకటన

M/S రామకృష్ణ రైస్ వర్కింగ్ కంపెనీ, కొల్లూరు లోగడ భాగస్తులయిన శ్రీ బూర్లె వెంకట సీతారామయ్యగారి దత్తు కుమార్తె వెంకట నాగభూషణరావు తేది 1—4—68 న వ్యాపారము నుండి రిటైరు అయినందున తేది 1—4—68 నుండి సదరు రామకృష్ణ రైస్ వర్కింగ్ కంపెనీ కొల్లూరు వ్యాపారముతో గాని లావాదేవీలతో గాని ఎట్టి సంబంధములేదని ఇందుమూలకముగాని తెలియజేయడమయినది.

బూర్లె వెంకట నాగభూషణరావు

ఆంధ్రప్రదేశ్ - అటవీశాఖ

వేలము నోటీసు

కడప డివిజను అటవీశాఖకు చెందిన బీడి ఆకులు, తాటిబుంజలు, ఎండుటాకులున్న మరియు మామిడిపండ్లు గుత్తలు [లీజులు] 1971 వ సంవత్సరమునకుగాను కడపజిల్లా అటవీశాఖాధికారి కార్యాలయము ముందు అవరణమునందు 1970 వ సంవత్సరము నవంబరు 2 వ తారీఖున, కడపజిల్లా అటవీ శాఖాధికారి వారిచేగాని వారిచే నియమింపబడిన వారిచేగాని బహిరంగముగావేలము చేయబడును.

వేలము యొక్క షరతులను గూర్చిగాని వేలము చేయబడు గుత్తలు [లీజులు] నుగూర్చి గాని పూర్తి వివరములు కడపజిల్లా అటవీశాఖాధికారివారిని తెలుసుకొనవచ్చును.

సం. యస్. వి. సుబ్బన్న,
జిల్లా అటవీశాఖాధికారి, కడప.

బిల్‌నామా నోటీస్

కృష్ణాజిల్లా బంటుమిల్లి గ్రామ కావురస్తు రాలున్నూ ప్రస్తుతం గుంటూరు జిల్లా మంగళగిరి గ్రామ కావురస్తురాలున్నూ అయిన వనంతం కోటయ్యగారి భార్య అచ్చమ్మ తేదీ 27—3—1970 న తన తాలూకు గుంటూరు జిల్లా పిరంగిపురం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా నెం. 113 తాల్కూరు గ్రామంలోని యు. 3—10 తేక 1—254 హెక్టార్ల భూమిని తనపేర బిల్‌నామా వ్రాసినదని చెప్పుచూ దానిని మంగళగిరి గ్రామ కావురస్తురాలు అయిన సాంబశివరావుగారి భార్య దమయంతి ఈ ఆఫీసులో అపెక్షించిరనంతరం తేదీ 14—10—70 న విచారణ జరిపి రిజిస్టరు చేయగోరుచూ దాఖలుచేసిరి. సదరు బిల్‌నామా రిజిస్ట్రేషను నిమిత్తమై ఆక్షేపణ జేయగోరువారు తేదీ 20—11—1970 న ఉదయం 11 గంటలకు యీ ఆఫీసులో హాజరయి తెలియజేసుకొనవచ్చును.

జె. వి. శ్రీరామారావు,
సబ్ రిజిస్ట్రారు,
సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, నంగళగిరి,
గుంటూరు జిల్లా. 22—10—1970.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

బిక్ వర్క్సు (ప్రాజెక్టు) డిపార్టుమెంటు

టెండరు నోటీసు 4/70 71

(1) ఈ దిగువ నుదహరించిన పనులకు గాను సీలుచేసిన టెండర్లు మూడవతరగతిగాని, అంతకు పైతరగతిగాని రిజిష్టరు కాంట్రాక్టర్లు నుండి శ్రీ నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్, నూజివీడు టెండింగు ఇంజినీరు వారిచే గుంటూరులోవారిఆఫీసునందు 23—11—70 సాయంత్రము 4 గంటల వరకు తీసికొనబడును.

(2) కాంట్రాక్టు ఫారము:—లంప్‌సమ్.

(3) పనిపేరు:—

(ఎ) పెదనందిపాడు ఛానలుమీద కి. మీ 20.59 (మై. 12—6—200) వద్ద అక్విడక్టు కట్టుట.

(బి) పెదనందిపాడు ఛానలుమీద కి. 25.45 (మై. 15—6—300) వద్ద సూపర్ పాసేజి కట్టుట

(సి) ధరావత్తు సొమ్ము: రూ. 10,000 అయిటము (ఎ)
రూ. 3,050 అయిటము (బి)

(డి) కాంట్రాక్టు కాలపరిమితి:—
అయిటము (ఎ) 18 నెలలు.
అయిటము (బి) 9 నెలలు.

(4) టెండరు ఫారములు ఒక్కొక్కటి సెట్టుకు సేల్సుటాక్సుతోసహా రూ. 17—25 మరియు రూ. 12—10 వరుసగా 3 ( ) మరియు 3 (బి) పనులకు చెల్లించి నూజివీడు టెండింగు ఇంజినీరు వారి ఆఫీసు నుండి తేదీ 16—11—70 తరువాత ఆఫీసు పనిచేయు దినములలో ఆఫీసు పనిచేయు సమయములలో పొందవచ్చును. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులు తిరిగి వాపసు చేయబడదు. టెండర్లు తీసుకొనురోజున సామాన్యముగా టెండరుఫారములు అందజేయబడవు.

(5) టెండరు ఫారములకు ధరఖాస్తులు 9—11—1970 తేదీలోగా ఆఫీసుకు చేరవలెను.

(6) టెండరు ఫారముల ఖరీదు పే అండ్ ఎక్కౌంట్స్ ఆఫీసరు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, గుంటూరు—4 వారి పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో గాని చెల్లించి సదరు డిమాండు డ్రాఫ్టును టెండరు ఫారముల కొరకు ధరఖాస్తుతో పంపవలెను.

గమనిక:— శ్రీ నాగార్జునసాగర్ కెనాల్సు చీఫ్ యింజినీరు వారి పక్షాన రు. 50,000/— అండ్ నమ్ డిపాజిట్టు చేసి, నిర్ణీతమైన బాండ్ వ్రాసిన వారు పై నుదహరించిన ధరావతుతో 2/5వ వంతు మాత్రమే చెల్లించవచ్చును.

(సం) పి. వి. రావు,
సూపరింటెండింగు ఇంజినీరు.
నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్,
గుంటూరు -4, తేది 20 -10—70

సెంట్రల్ పి. డబ్ల్యు. డి,
మద్రాసు

తిరుపతి యందు కేంద్రీయ సంస్కృత విద్యాపీఠమునకు చెందిన 4 స్కాలర్షిప్ 50 విద్యార్థులకు హాస్టల్ నిర్మించు పనికై భవన భాగపు నిర్మాణము—లో కైపు నీటిసరఫరా మరియు శానిటరీ పనులు చేయుటకై సెంట్రల్ పి. డబ్ల్యు. డి వారిచే ఆమోదింపబడిన కంట్రాక్టర్లు మరియు రాష్ట్ర పి. డబ్ల్యు. డి., ఎం. ఇ.ఎస్, హైవేస్ / రైల్వేస్‌లకు చెంది తగిన వర్గమునకు సంబంధించిన కంట్రాక్టర్ల నుండి ఇండియా ప్రెసిడెంటు తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, మద్రాస్ సెంట్రల్ డివిజన్ [నార్త్] సెంట్రల్ పి. డబ్ల్యు. డి బ్లాకు నెం: I ; 1వ అంతస్తు, శాస్త్రి భవన్, 35 హడోస్ రోడ్, మంగంబాకం, మద్రాస్—6 వారిచే, సీలుచేసిన అయిటమ్ రేటు టెండర్లు తేది 9—11—70 సా. 3 గంటల లోగా మరల దాఖలు చేయవలసి కోరబడుచున్నది.

ఎస్టిమేటు ఖరీదు రూ: 2,16,191.

ఎర్నెస్టు సొమ్ము. రు. 5405.

టెండర్లు అదేదినము సా. 3.15 గంటలకు ఎగ్జిక్యుటివ్ ఇంజినీరు, మద్రాస్ సెంట్రల్ డివిజన్ [నార్త్] సెంట్రల్ పి. డబ్ల్యు. డి. మద్రాస్—6 వారి ఆఫీసునందు తెరువబడును.

ఎర్నెస్టు సొమ్ము, రిజర్వుబ్యాంకు గ్యారంటీ గల షెడ్యూల్డు బ్యాంకునందు డిపాజిటు చేసి, పొందిన రశీదు టెండరునకు జతపర్చి సమర్పించవలెను.

టెండరు ఫారములను యీ ఆఫీసు నుండి సెట్టు ఒకటికి రు 15 మరియు + 3% అమ్మకంపన్ను చెల్లించి [తిరుగు జవాబు] తేదీ 7—11—70 సా 5 గంటల వరకు పొందవచ్చును. కనీసము రు. 2 లక్షల విలువ గల పనులు తాము చేసియున్నట్లు తగిన అధికార్ల నుండి నిర్దుష్టమైన దాఖలాలు చూపినయెడల, సి.పి. డబ్ల్యు. డి కంట్రాక్టర్లుగా లేని తగిన వర్గపు కంట్రాక్టర్లకుకూడా టెండరు ఫారములు జారీచేయబడును. టెండరుఅభ్యర్థనతో, కంట్రాక్టరు తమ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు కూడా దాఖలుపర్చవలెను.

పైన తెలిపిన విధముగా ఎర్నెస్టు సొమ్ము డిపాజిటు చేయని కంట్రాక్టర్ల టెండర్లు వెంటనే నిరాకరింపబడును.

రాజధాని వార్తలు

ఇంటర్‌మీడియట్ కోర్సులో జియాలజీకి సానం

అధ్యాపకుల సమావేశం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 25: ఇంటర్ మీడియట్ పరీక్షలకు సంబంధించిన పాఠ్య ప్రణాళికలో భూగర్భ శాస్త్రం సబ్జెక్టు (జియాలజీ కోర్సు) పూర్తిగా లేకుండా చేయడం పట్ల ఆందోళన వ్యక్తమవుతూ ఇక్కడి మెస్సు ఉస్మానియా, వెంకటేశ్వర ఆంధ్ర యూనివర్సిటీలో భూగర్భ శాస్త్ర అధ్యాపకులు ఒక సమావేశంలో నిరసన వ్యక్తం చేశారు.

ఈ సమావేశాన్ని ఉస్మానియా యూనివర్సిటీ జియాలజీ శాఖ అధిపతి ప్రొఫెసర్ ఎస్. జి. చక్రపాణిరావుగారు, అధ్యక్షత వహించారు.

మానవ విజ్ఞానాభివృద్ధికి సహజ వనరులను వినియోగించుకోవడానికి ఇప్పుడు ప్రపంచమంతటా విజ్ఞానశాస్త్రీ భూగర్భ శాస్త్రం ప్రాధాన్యత అనే సత్యం దృష్ట్యా ఇంటర్మీడియట్ స్థాయిలో జియాలజీ పాఠ్య ప్రణాళికలో చేర్చాలని సమావేశం ఇంటర్మీడియట్ బోర్డును విజ్ఞప్తి చేసింది. ఈ క్రింది విధంగా జియాలజీ కలిపి ఇంటర్మీడియట్‌లో గ్రూపులు ఏర్పాటు చేయవచ్చునని సూచించారు.

(1) జియాలజీ— ఫిజికల్ సైన్సెస్ జనరల్ మేథమెటిక్స్ (2) ఫిజికల్ సైన్సెస్, మ్యాథమెటిక్స్, జనరల్ జియాలజీ, (3) ఫిజికల్ సైన్సెస్, బయలాజికల్ సైన్సెస్, జనరల్ జియాలజీ (4) జియాలజీ, ఫిజికల్ సైన్సెస్ జనరల్ జియాలజీ.

"ఆంధ్రప్రదేశ్‌లో జియాలజీ విద్య—అనే అంశంపై త్వరలో ఇక్కడ ఉస్మానియా యూనివర్సిటీ జియాలజీ శాఖలో ఒక సదస్సు ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు.

తెలంగాణా పి. యు. సి. కోర్సులలో ప్రవేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 25: హెచ్. ఎస్. సి. పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి పి. యు. సి. లోను, సర్టిఫికేట్ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి మొదటి సంవత్సరపు డిగ్రీకోర్సులోను చేర్చుకోవాలని తెలంగాణాలోని అన్ని కళాశాలల (ప్రిన్సిపాల్) ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కోరింది.

కళాశాలల్లో ప్రవేశానికి గడువు తేదీ నవంబరు 9.

విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయం జారీ చేసిన పత్రికా ప్రకటన ఈ క్రింది విధంగా తెలిపింది. 1970 జూలైలో జరిగిన హెచ్. ఎస్. సి. (మెట్రిక్యులేషన్) హెచ్. ఎస్. సి పరీక్షల ఫలితాలు 1970 ఆగస్టు నెలాఖరు నాడు ప్రకటించారు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారిని తెలంగాణా ప్రాంతంలోని అనుబంధ కళాశాలల్లో పి. యు. సి. లోగాని, మొదటి సంవత్సరం డిగ్రీకోర్సులోగాని చేర్చుకోవడానికి అనుమతి కల్పించాలని సూచిస్తూ విద్యాశాఖ డైరెక్టర్ సెప్టెంబర్ మొదటి వారంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునికి లేఖ వ్రాశారు.

ఎ. జి. ఆఫీసు తెలుగు నాటక సమితి వార్షికోత్సవాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 25: అక్టోబరు 25వ తేదీ నాటి సమితి అకౌంటెంట్ జనరల్ - కార్యాలయం, హైదరాబాద్ వారు 12వ వార్షిక సాంస్కృతిక ప్రదర్శనోత్సవాన్ని టీం ప్రభాకరిలో జరుపుకున్నారు.

సమితి ఉపాధ్యక్షులు శ్రీ పి. ఎం. జి. మురళీకృష్ణ అతిథులకు ఆప్యాయం తెలిపారు.

సహాధ్యక్షులు, అకౌంటెంట్ జనరల్ అయిన శ్రీ కె. ఎస్. భద్రనాయుడు చెప్పిన కళాపోషణం గూర్చి ప్రశంసిస్తూ సమితికి కావలసిన సహాయ సహకారాలందజేస్తామని తాము సిద్ధమని అన్నారు.

అనంతరం ఉత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిసి దక్షిణాది శ్రీ పి. ఎస్. రావు గారిని సత్కరించి, సమితి తరపున స్మారక పత్రం సమర్పించారు. ఈ సందర్భంలో శ్రీ పి. ఎస్. రావుగారు వివిధ దేశాలలోని నాటక పరిణామాలను సమీక్షిస్తూ, తెలుగు నాటక సమితి "రమణో మా జ్యోతిర్ మయం అన్న అజరామర్యాన్ని అనుసరిస్తూ ప్రగతిపథంలో పయనించాలని కోరారు.

శ్రీ ఎస్. రామయ్యర్ తన ప్రారంభోపన్యాసంలో తెలుగు నాటక సమితి సాధిస్తున్న విజయపరంపరలను అభినందిస్తూ అకౌంటెంట్ జనరల్ గారు సమితికి కావలసిన ఆర్థిక సహాయాలను అందజేయాలని కోరారు.

నాటక సమితి కార్యదర్శి శ్రీ ఎం. వి. రమణ వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

తదనంతరం తెలుగు నాటక సమితి సభ్యులైన శ్రీయులు అర్. వి. నరసింహం, వి. శ్రీనివాస్, కె. రాధాకృష్ణమూర్తి, పి. వెంకటేశ్వరరావు, టి. రామచంద్రరావు, చెంగల్రాయచెట్టి, జి. నాగన్న, అతిథిపాత్ర కుమారి విజయలక్ష్మి కలసి పాటించిన, శ్రీ రావి కొండలరావు నాటకం "పట్టాలు తప్పినబండి; శ్రీ ఎస్. వి. కృష్ణాజీ దర్శకత్వంలో శ్రీయుతులు రామానుజం, కృష్ణల సంగీత సారథ్యంలో ప్రదర్శింపబడింది.

సిద్దిపేట ఎన్నికల ప్రచారం

పి. నరసారెడ్డి, వెంగళరావుల పర్యటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 25: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. నరసారెడ్డి రాష్ట్రపరిషత్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రభృతులు ఇవాళ సాయంకాలంలో సిద్దిపేట వెళ్ళారు.

సిద్దిపేట నియోజకవర్గం నుంచి శాసన సభకు కొత్తకాంగ్రెసు అభ్యర్థిగా పోటీ కొస్తున్న శ్రీ పి. వి. రాజేశ్వరరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ, ఆ నియోజక వర్గంలో ప్రచారం చేస్తారు.

సిద్దిపేట నియోజక వర్గం నుంచి శ్రీ పి. బి. రాజ రాజేశ్వరావు కాంగ్రెసు సభకు ఏర్పడిన భారీ జనసమూహం అభ్యర్థులు మాత్రం ఇప్పుడు పోటీచేస్తున్నారు. శ్రీ పి. వి. రాజేశ్వరరావు (కొత్త కాంగ్రెసు), శ్రీ మదన మోహన్ (తెలంగాణా ప్రజాసమితి), శ్రీ ఏ. గురవారెడ్డి (వితవాద కమ్యూనిస్టు) నిలుచుంటున్నారు. అభ్యర్థులందరూ పోటీ నుంచి విరమించుకొన్నారు.

సాధారణ భీమా, ఎగుమతి దిగుమతి వాణిజ్యం జాతీయం

వెంటనే జరగాలని హైదరాబాద్ సభలో కేంద్రమంత్రి భగవత్ ఝా ఆజాద్ సూచన

హైదరాబాద్, అక్టోబరు 25: శాంతియుత మార్గాల ద్వారా పోషణీయం సాధించలేనిచో, రక్తపాత పూరితమైన విప్లవం ద్వారా అది సంభవించగలదని కేంద్ర కార్మిక శాఖ సహాయమంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్ నేడిక్కడ పేర్కొన్నారు.

కాంగ్రెస్ సోషలిస్టు పోరం ఆధ్వర్యాన జరిగిన పెద్ద బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, సాధారణ భీమా, ఎగుమతి దిగుమతివాణిజ్యం జాతీయీకరణకు వెంటనే చర్యలు తీసుకొనవలసి వున్నదన్నారు. తద నంతరం సంపద సమానంగా పంపిణీకి చర్యలు గైకొనబడాలన్నారు.

సంపన్న వర్గ ప్రణాళికలు ఆర్థిక అసమానతలను మరింత విస్తృతం చేసినవని, సంపన్నులను మరింత సంపన్నులుగాను, బీదవారిని మరింత బీదవారిగాను చేసిన పని అయిన అన్నారు.

దేశంలో నెలకొన్నన్న సాంఘిక సరిగా మాలను ప్రభుత్వ అధికారులు న్యాయవిభాగం దృష్టిలో పెట్టుకోవాలని ఆయన చెప్పారు.

భారత్‌లోని బీద ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బు అనుభవించడం మాజీ సంస్థానాధీశుల ప్రాథమిక హక్కు అయితే ప్రాథమిక హక్కులను తప్పక పునఃపరిశీలించవలసి వున్నదని ఆయన అన్నారు.

అక్టోబరు 30 ఐచ్ఛిక సెలవు: రాష్ట్రప్రభుత్వంప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 25: అక్టోబరు 30, శుక్రవారం, "దీపావళి పూజ; నందు బంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐచ్ఛిక సెలవు రోజుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

కాశ్మీర్ సమస్య: భారత్‌పై ఒత్తిడి

1 వ పేజీ తరువాయి

చర్చలలో ఈ విషయం ప్రస్తావించినట్లు తెలిసింది.

పాకిస్తాన్‌తో గల అన్ని సమస్యలనూ తాష్కెంట్ ప్రకటనకనుగుణంగా పరిష్కరించుకోవాలని భారత్ నొక్కివక్కాణిస్తున్నదనీ అయితే బలప్రయోగం ద్వారాగానీ, విదేశాల ప్రమేయం ద్వారాగాని, వాటిని పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ ఆశించినంత కాలం మంతనాలు అసాధ్యమనీ కూడా శ్రీమతి గాంధీ స్పష్టం చేశారు.

స్వరణ్ సింగ్ రోజర్స్‌చర్చలు

శ్రీ స్వరణ్‌సింగ్—శ్రీ రోజర్స్ నిన్న జరిపిన సుమారు 75 నిమిషాల చర్చ భారత్—అమెరికా సమస్యలను గూర్చి, అగ్నేయాసియా పరిస్థితులను గూర్చి చర్చించారు.

ఈ సమావేశం శ్రీ రోజర్స్ నివాసంలో జరిగింది.

మొన్నరాత్రి సమావేశంలో మాదిరిగానే పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల అమ్మకం ప్రస్తావనకు వచ్చింది. శ్రీ స్వరణ్‌సింగ్ భారత దేశం వైఖరిని వివరించి, భారత్‌లో ఈ విషయానికి సంబంధించిన విమర్శలను గూర్చి శ్రీ రోజర్స్‌కు పెద్దపీట చేశారు.

పాకిస్తాన్‌కు చైనా నుంచి దూరం చేసేందుకే ఈ ఆయుధాల అమ్మకం ఉద్దేశించబడింది అమెరికా వాదాన్ని శ్రీ రోజర్స్ పునరుద్ఘాటించారు. అయితే నిన్న న్యూయార్క్ టైమ్స్ పత్రికలో పడిన పాకిస్తానీ లేఖ తెల్పిన విషయాలు దృష్ట్యా ఈ వాదం ఆశక్తకరే.

భారతదేశం వైఖరి ఏమిటో అన్ని మాటలకు తావులేని విధంగా శ్రీ రోజర్సుకు చెప్పడం జరిగింది. పత్రికావిలేఖరులు గాని, పరిశీలకులు గాని భారత్ విధానాలను మార్చి నీలుకలేదని కూడా ఆయనకు స్పష్టం చేయడం జరిగింది.

పశ్చిమాసియా, ఆగ్నేయాసియాలకు సంబంధించి కొత్తగా కలిగిన పరిణామాలను గూర్చి ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు చర్చించారు. ఒకరి అభిప్రాయాలను మరొకరు అవగాహన చేసుకున్నారు. శాంతి సాధనకు అనువుగా అమెరికా వైఖరి స్థిరత్వాన్ని మార్చుచుండే అవకాశం కనిపించలేదు.

పాక్ చైనాలదురాక్రమణగురించి పేర్కొనకపోవటం శోచనీయం

సమితిలో ప్రధానమంత్రి ప్రసంగంపై వాజ్‌పేయీ నిశిత విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 25: బిహార్ రాష్ట్ర సమితి పార్టీప్రతినిధి సభలో ప్రధాని చేసిన ప్రసంగంలో శాంతిని కోరే నారలే ఏమీ ఏర్పుగా పొరుగు దేశాల దురాక్రమణము గురి అవుతున్నదనే మాట ఎక్కడా చెప్పకపోవటం ఆశ్చర్యం కలిగిస్తున్నదని అఖిల భారతీయ జనసంఘం అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయీ నేడిక్కడ యువజన బహిరంగసభలో మాట్లాడుతూ నిశితంగా విమర్శించారు.

వియత్నామీయా సంక్షోభం గురించీ, వియత్నాం యుద్ధం గురించీ నాల్గుసార్లు తమ ప్రసంగంలో ప్రస్తావించిన ప్రధాన మంత్రి, పాకిస్తాన్, కమ్యూనిస్టు చైనాలు దురాక్రమణ వలన చేజారిన భూభాగాలను అనుభవించకుండా మూడ వలసిందిగా పక్క రాష్ట్ర సమితిని కోరి వుండవలసింది, అని ఆయన పేర్కొన్నారు. దీన్నిబట్టి క్రిప్తలిగాంధి, దేశంలో ప్రజలను కలవరపరిచే సమస్యల గురించి ఆలోచించే ఆసక్తి లేకుండా అంతర్జాతీయ సమస్యలతో తీవ్రంగా సతమతమయినట్లు తోస్తుంది అని శ్రీ వాజ్‌పేయీ విమర్శించారు.

కమ్యూనిస్టు చైనావల్ల భారత్ విధానంలో మార్పు కోసం ప్రజలు నిరీక్షిస్తున్నారు.

కమ్యూనిస్టు చైనా ఆక్రమ ఆక్రమణలో వున్న భారత భూభాగాలను ప్రతి అంగుళం పేర విముక్తి చేయుటకు జాతీయ ప్రతిజ్ఞ చేయవలసి వుందని ఆయన అన్నారు.

నైరాపాటం జరిగినప్పటికీ, జాతీయ గౌరవానికి, ప్రాదేశిక సమగ్రతకు భంగకరమైన రీతిలో దగుబాజీతనం వైఖరి అవలంబించటానికి నిదర్శనం కార్యాయత్నం అయినట్లు కనపడుతుంది.

లోగడ హిందీ చీనీ భాయిభాయి నినాదాలతో మాయంచేసినట్లే, ఇప్పుడుకూడాపంచి మాటలు చెప్పి చైనా మోసం చేయటం జరుగగలదనీ, చైనా ప్రదర్శించే వైఖరిపై ఆధారపడి భారత్ తన విధానాన్ని రూపొందించుకొనకూడదనీ శ్రీ వాజ్‌పేయీ పేర్కొన్నారు.

పాకిస్తాన్‌కు మారణ ఆయుధాలు ఇవ్వటం ఎయిటం మరల ఆరంభించడం ద్వారా నిక్సన్ ప్రభుత్వం, భారత్, అమెరికా మైత్రికి ఆపార నష్టం కలిగించిందని ఆయన అన్నారు.

ఈ అమెరికన్ ఆయుధాలు భారత్‌పై ప్రయోగించబడతవనే మాటను వేళ చెప్పనక్కర్లేదు. పాకిస్తాన్‌కు కట్టబెట్టం చేయబడిన ఆయుధాల ద్వారా ఏర్పరుచుకున్న సైనిక శక్తితోనే 1965లో భారత్‌పై దురాక్రమణ చేయటం

దక్షిణ భారత హిందీ ప్రచారసభ రాష్ట్రభాష పరీక్షా ఫలితాలు

మద్రాసు, అక్టోబరు 25: దక్షిణభారత హిందీ ప్రచార సభ నిర్వహించిన ఆగస్టులో విశ్వవిద్యాలయ హిందీ రాష్ట్రభాష పరీక్షలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఈ దిగువ విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

ప్రథమశ్రేణి: 1723 814 815 77 850

2067 92 104 24 33 47 62 63 366 415 26 27 28 711 39 42 56 85

3043 44 52 53 55 59 72 79 92 93 95 123 28 29 31 66 71 92 503 09 11 12 13 673 705 06 21 807 20 35 36 46 91 962

4020 23 38 101 26 29.

ద్వితీయశ్రేణి: 1687 89 91 నుంచి 95 98 99

1700 01 05 08 09 13 15 నుంచి 19 22 24 26 నుంచి 35 39 40 41 46 47 49 51 నుంచి 55 57 నుంచి 60 66 68 74 76 నుంచి 79 81 నుంచి 84 90 91 93 95 నుంచి 99.

1801 06 08 10 11 12 16 18 19 20 23 నుంచి 28 36 38 39 40 43 44 46 నుంచి 55 58 60 65 70 71 73 నుంచి 76 78 నుంచి 82 84 86 87 88 93నుంచి 96 99

1900 04 06 07 11 18 22 24 28 30 38 39 41 43 46 49 51 నుంచి 54 57 నుంచి 62 65 నుంచి 71 74 76 81 83 నుంచి 86 88 నుంచి 94 96 నుంచి 99

2000 01 02 04 06 10 11 13 16 17 21 26 నుంచి 29 36 38 40 42 నుంచి 49 51 నుంచి 55 57 59 61 62 64 66 68 69 71 72 73 76 నుంచి 80 83 84 85 90 91 94 95 98

2100 నుంచి 03 05 07 నుంచి 10 14 15 16 18 22 23 26 నుంచి 30 32 34 36 38 39 41 43 నుంచి46 49 నుంచి 52 54 నుంచి 57 59 60 61 64 65 67 నుంచి 70 72 74 నుంచి 78 80 నుంచి89 94 95 96 99

2200 01 03 04 05 07 08 09 12 13 16 17 19 20 21 23 నుంచి 27 29 31 35 36 37 39 41 42 43 47 నుంచి 51 53 నుంచి 59 63 69 నుంచి 75 78 80 81 82 87 నుంచి 95 99

2300 02 03 04 06 08 నుంచి 11 13 14 17 22 25 నుంచి 35 40 41 42 45 47 48 51 53 54 55 57 నుంచి 60 62 65 67 69 71 75 76 78 81 82 84 నుంచి 91 93 96 98 99

2402 నుంచి 07 09 నుంచి 12 14 16 18 21 25 29 36 38 40 41 43 44 48 52 53 54 56 57 58 60 62 67 నుంచి 70 73 75 76 79 80 81 90 92 94 96 99

2501 03 నుంచి 09 11 18 20 21 24 25 27 29 30 31 34 నుంచి 40 42 నుంచి 45 47 52 నుంచి 55 58 61 63 64 69 71 74 76 80 నుంచి 87 91 నుంచి 95 97 98 99

2601 02 06 07 11 13 16 17 25 26 28 నుంచి 32 34 35 37 40 నుంచి 51 53 57 62 నుంచి 65 70 74 81 నుంచి 87 89 91 92 93 97 98

2701 04 06 నుంచి 10 12 నుంచి 24 28 నుంచి 38 40 41 54 55 57 59 60 62 64 నుంచి 68 70 72 76 77 78 81 83 86 87 88 93 94 95 99

2800 నుంచి 09 12 నుంచి 17 19 22 23 26 నుంచి 29 32 36 నుంచి 59 61 63 64 68 70 నుంచి 75 77 78 79 82 నుంచి 99

2901 04 నుంచి 17 19 24 నుంచి 30 32 34 35 38 39 40 47 51 52 54నుంచి 57 60 61 63 64 65 67 69 72 73 76 78 79 82 83 84 86 87 88 91 92 93 95 నుంచి 98

3002 03 05 07 08 09 12 13 14 16 17 18 21 23 నుంచి 26 28 32 33 35 38 40 41 42 47 48 49 51 54 56 57 58 60 61 63 నుంచి 71 73 75 నుంచి 78 81 82 84 నుంచి 87 89 91 96 నుంచి 99

3101 02 03 05 07 08 09 11 13నుంచి20 24 నుంచి 27 32 33 34 36 నుంచి 39 41 42 43 45 46 47 50 51 54 నుంచి 57 59 61 63 65 67 70 74 75 77 78 79 81 నుంచి 87 89 90 91 93 94 96 98 99

3201 02 04 నుంచి 07 09 నుంచి 13 15 19 20 22 24 25 32 35 37 39 41 43 నుంచి 47 49 నుంచి 56 60 62 63 64 66 67 68 71నుంచి78 80 81 91నుంచి 99

3300 నుంచి 05 07 08 10 11 12 18 19 20 28 30 33 35 నుంచి 40 42 43 45 46 47 49 నుంచి 58 61 నుంచి 68 74 75 76 78 నుంచి 81 83 నుంచి 90 95 98 99

3401 02 04 05 06 08 12 నుంచి 18 20 నుంచి 31 34 నుంచి 37 42 నుంచి 48 51 52 54 55 57 59 నుంచి 69 71 73 నుంచి 76 80 81 82 84 85 86 88 89 90 92 నుంచి 96 98 99

3500 01 02 04 నుంచి 08 10 15 16 18 నుంచి 22 25 26 27 29 నుంచి 38 40 నుంచి 43 45 నుంచి 49 51 52 54 56 59 60 61 63 65 నుంచి 70 72 నుంచి 82 85 నుంచి 92 94 నుంచి 99

3600 02 03 06 నుంచి 13 16 18 19 22 నుంచి 27 29 31 నుంచి 34 36 37 40 41 44 45 49 50 51 55 నుంచి 61 63 65 66 68 71 74 78 నుంచి 87 89 90 92 93 96 99

3700 02 03 07 08 09 11 నుంచి 20 22 23 26 27 28 30 నుంచి 33 35 37 38 40 నుంచి 46 48 49 51 52 53 55 57 59 నుంచి 62 65 నుంచి 68 70 72 నుంచి 81 83 నుంచి 91 94 నుంచి 98

3800 నుంచి 06 09 11 13 15 నుంచి 19 22 నుంచి 28 30 31 32 34 37 38 40 నుంచి 45 47 48 49 51 52 53 56 నుంచి 59 63 64 68 నుంచి 71 73 నుంచి 80 82 83 84 86 నుంచి 90 93 నుంచి 98

3900 నుంచి 05 07 08 09 14 నుంచి 21 26 28 30 32 34 నుంచి 37 40 నుంచి 43 45 47 48 50 నుంచి 55 58 60 61 63 65 నుంచి 71 73 74 75 77 78 79 81 82 84 86 96 98 99

4003 05 06 08 నుంచి 13 18 19 21 22 24 25 26 28 30 నుంచి 36 39 నుంచి 43 45 49 50 52 నుంచి 55 58 నుంచి 66 68 నుంచి 75 77 79 80 82 84 నుంచి 89 91 నుంచి 94 96 99

4100 02 03 05 నుంచి 13 15 నుంచి 20 22 నుంచి 25 27 31 33 నుంచి 38 39.

కృష్ణా జిల్లాకు అడుసుమిల్లి కుటుంబం సేవ

శ్రీ సుబ్రహ్మణ్యం షష్టిపూర్తి సభలో ప్రశంసలు

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, అక్టోబరు 25: గుడివాడనునితి అధ్యక్షులు శ్రీ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యగారి షష్టిపూర్తి ఉత్సవం ఇక్కడకు మూడు మైళ్ళ దూరమున గల "సిద్ధాంతము"లో అతి వైభవముగా జరిగింది. సుబ్రహ్మణ్యం దంపతులు మరల వేదోక్తముగా వివాహము చేసుకుని, అశేష బంధుమిత్రులకు, అభిమానులకు ఆనందం చేకూర్చారు.

ఈ సందర్భములో జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ సంస్థ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు అధ్యక్షత వహించారు. ప్రముఖ కవులు శ్రీ పెనుమత్స సత్యనారాయణరాజు, శ్రీ కాకాని సరసింహారావు, శ్రీ సుంకర శివరామయ్య, గుళ్ళపల్లి వెంకటరామయ్య, రాఉంగి ఏకాంబరం ముగ్గురువారు శ్రీ సుబ్రహ్మణ్యం దంపతులను ఆశీర్వదిస్తూ పద్యములు చదివిరి.

సభా అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు మాట్లాడుతూ, నేడు రాజకీయాలలో రాజకీయ సుస్థిరత్వము లోపించినదని రాజకీయ విశిష్టతగల కృష్ణాజిల్లా, రాజకీయములలో సుస్థిరత చేకూర్చి కృష్ణాజిల్లాను ఆదర్శముగా రూపొందించాలని ఉద్బోధించారు. జిల్లా రాజకీయములలో అడుసుమిల్లివారి కుటుంబము వారి తండ్రుల తాతల హయాములనుండి ప్రముఖ పాత్ర వహించినదని వివరించారు.

శ్రీ కరెడ్ల నరసింహము, శ్రీ మాగంటి అంకినీడు, కోగంటి రాజబాబయ్య, ఉప్పులూరి వాగభూషణం, ఎ. వి. రాఘవయ్య, పుట్టగుంట శివరాము కృష్ణయ్య, గిత్తా పద్మనాభం, ప్రభృతులు శ్రీ సుబ్రహ్మణ్యమును అభినందిస్తూ మాట్లాడిరి.

మంత్రులు శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ కృష్ణమూర్తి వాయుడు, మాజీ మంత్రి యస్. బి. పి. పట్టాభి రామారావు మున్నగువారు పంపిన శుభాకాంక్షలను, శ్రీకోగంటి రాజ బాబయ్యగారు చదివారు. అవతరం శ్రీ సుబ్రహ్మణ్యం కృతజ్ఞతను తెలియజేశారు. విశ్వశాంతి పీఠాధిపతి శ్రీ ఉప్పుపాటి విశ్వేశ్వరరావుగారు వందన సమర్పణ గావించారు.

వెంకట సుబ్రహ్మణ్యం దంపతులు ఆహ్వానితులకు విందు చేశారు.

పొగాకు ధరల స్థిరీకరణకు కృషి

గుంటూరు సమావేశంలో సూచన

గుంటూరు, అక్టోబరు 25: భారత పొగాకు సంఘంవారి సర్వసభ్య సమావేశం యిటీవల శ్రీ కొల్లూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. 70 మంది సభ్యులు పాల్గొన్నారు.

ధరల స్థిరీకరణకు తోడ్పడడానికి పొగాకు ఎగుమతి వాణిజ్య పెంపుదల మండలివారు ధరల స్థిరీకరణనిధిని అమలు పరచాలని అవాంతర నిల్వలపథకం అమలు పరచాలని వాటిని కనీస ఎగుమతి ధరల పథకంగా భావించాలని కోరారు.

దొరపొగాకు వ్యాపారవిషయంలోగల అధ్వానపరిస్థితులు దృష్ట్యా ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేసి దాని సిఫారసులను 1971 జనవరిలో అమలు పరచాలని కేంద్రానికి విన్నవించడానికి ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలన్నారు.

సిగిరెట్ ఉత్పత్తి దారులు మిగులుగావున్న అమ్మకంకాని నిల్వలనుంచి తమకు కావలసిన మొత్తాలు ఖరీదు చేయాలని కోరారు. ప్రభుత్వ వ్యాపార సంస్థవారు అమ్మకం కాకుండా ఉన్న నిల్వలను వెన్వెంటనే ఖరీదు చేసే విధంగా కేంద్రాన్ని కోరడానికి కూడా నిర్ణయించారు.

సంఘంవారు హైదరాబాద్ వర్ష బాధితులకు రు. 25 వేలు సహాయంగా యిచ్చారు.

—:o:—

అవనిగడ్డ రైతు సభ సమావేశం వాయిదా

విజయవాడ, అక్టోబర్ 25: కృష్ణాజిల్లా అవనిగడ్డలోను పరిసర ప్రాంతాలలోను ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున నవంబరు మొదటి తేదీకి అక్కడ ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ధాన్యం ఉత్పత్తి దారుల సమావేశం వాయిదాపడింది. నవంబరు ఆఖరు వరకు సమావేశం జరుగరాదని రాష్ట్ర కిసాన్ సమ్మేళన్ అధ్యక్షుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు తెలియజేస్తున్నారు.

—:o:—

చెరకుమిల్లు పనివారల మాఖ్య సమావేశం

విజయవాడ, అక్టోబరు 25: ఆంధ్రప్రదేశ్ చెరకు మిల్లు పనివారల సమాఖ్య వార్షిక సమావేశం కృష్ణాజిల్లా ఉయ్యూరులో నవంబరు 28, 29 లో జరుగుతుందని ఉపాధ్యక్షుడు శ్రీ భావనారి తెలియజేస్తున్నారు. రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి సమావేశం ప్రారంభిస్తారన్నారు.

రాజమండ్రి, అక్టోబర్ 25: అనపర్తి పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ గోవిందరావు దొంగిలించబడిన టెలిగ్రాఫ్ తాగి వీగెలో నలో ముగ్గురు ముద్దాయిలను పట్టుకొని రామచంద్రపురం జ్యుడిషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేటు వద్ద హాజరుపరచి—కేసు పెట్టగా, ఆ మేజిస్ట్రేటు శ్రీ వి. ఎస్. రామమోహనరావు ఆ కేసును ముద్దాయిలు ముగ్గురికూ ఆరు నెలలు కటిన జైలుశిక్ష విధిస్తూ ఈ తీర్పు చెప్పారు.

స్వ. సం.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సలహాదారు

2 వారాలలో నిర్ణయం

మద్రాసు, అక్టోబరు 25: ప్రభుత్వ రంగంలో విశాఖపట్టణం, సేలం, హోస్పేట లలో తలపెట్టిన ఉక్కు ఫ్యాక్టరీలకు సలహాదార్లు పేర్లను రెండు వారాలలో ప్రకటించడం జరగగలదని కేంద్ర ఉక్కు శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. సాంబశివాయగం చెప్పారు.

పెద్ద పెట్టుబడి దృష్ట్యా ప్రతి ఫ్యాక్టరీకి వేరువేరు సలహాదారు అవసరమన్నారు.

ఈ ఫ్యాక్టరీల సివిల్ పనుల నిర్వహణ బాధ్యతను హిందూస్తాన్ స్టీల్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌కు అప్పగించవచ్చునని అయితే యీ విషయంలో ఖరారు నిర్ణయాన్ని ఇంకా తీసికోలేదని చెప్పారు.

హైదరాబాద్ రైతుల బృందం

బందరు వ్యవసాయక్షేత్రం పరిశీలన

(స్వకీయ విలేఖరి)

బందరు, అక్టోబరు 25: హైదరాబాదు జిల్లాకు చెందిన సుమారు 36గురు రైతులు ఇక్కడి బియ్యం పరిశోధన ఫీల్డ్ స్టేషన్ ఆధ్వర్యంలో పరిశోధన జరుగుతున్న తీరును పరిశీలించేందుకు వచ్చారు. ఈ బృందం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పర్యటించుతున్నారు. వీరు తూర్పు, పశ్చిమగోదావరిజిల్లాలు పర్యటించి22ఉదయం గుడ్లవల్లేరులో శ్రీ వల్లభనేని రంగయ్య డైరీ ఫారం, కోళ్ల పెంపకం కేంద్రాలు, వ్యవసాయ క్షేత్రాలు దర్శించి ఇక్కడకు చేరారు.

బందరులోని వ్యవసాయ క్షేత్రం సూపరింటెండెంటు శ్రీ కె. ఎస్. రాధాకృష్ణ, ఈ బృందానికి స్వాగతం పలికారు. ఈ క్షేత్రంలో ఉప్పు, చవుడు పొలాలకు అనువైన పరివంగడాలు ప్రవేశపెట్టి కృషి 16 ఏండ్లుగా సాగుతున్నది. ఎం. టి. ఎం.1, ఎం. టి. ఎం. 2, లేక దాన్యా అక్కుల్లు అనే వంగడాలు ఈ క్షేత్రం విడుదలచేసి వున్నది.

బృందం వచ్చిన శ్రీ లక్ష్మీ నరసింహారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

తమిళనాడులో మునిసిపల్ ఎన్నికలకు ఐక్యసంఘటన

సి. పి. ఐ. తో కలిసి పని చేయటానికి కొత్త కాంగ్రెస్ అంగీకారం

మద్రాసు, అక్టోబరు 25: రాష్ట్రంలో పది మునిసిపాలిటీలకు జరుగనున్నఎన్నికలలో పోరాడడానికి ఐక్యసంఘటనగా ఏర్పడే విషయంలో తమిళనాడు సి.పి.ఐ. తో కలిసి పనిచేసేందుకు కొత్తకాంగ్రెసు అంగీకరించింది.

కొత్త కాంగ్రెసు కార్యవర్గ సమావేశానంతరం సి.పి.ఐ. రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎం. కల్యాణసుందరం మొన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో ఈ విషయం చెప్పారు.

ఈ కృషికి తమ పార్టీ మద్దతు ఇవ్వటానికి శ్రీ సుబ్రహ్మణ్యం అంగీకరించినట్లు ఆయన తెలియజేశారు.

ఎన్నికలలో కాంగ్రెసు నాయకత్వంలోని ప్రతిపక్ష శక్తులతో పోరాడటానికిగాను పాపక్ష, ప్రజాస్వామ్య పక్షాల విశాల ఐక్యసంఘటనను ఏర్పాటుచేయాలని గత వారం కుర్తాళంలో జరిగిన తమ పార్టీ రాష్ట్ర సమితి నిశ్చయించినట్లు సి.పి.ఐ. నాయకుడు చెప్పారు.

ఈ సందర్భాన డి.ఎం.కె. ముఖ్యమంత్రిగా, సి.పి.ఎం., పి.ఎస్.పి., నాయకులతో సంప్రదిస్తున్నామని ఆయన చెప్పారు. ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసే విషయమై వారికి ఇప్పటికే వ్రాస్తున్నామని తెలియజేశారు.

ఏర్పడబోయే ఫ్రంట్‌కు పేరు ఏమియినా పెట్టారా అనగా కొత్త కాంగ్రెసు అంగీకరించినప్పటికీ మిగిలిన పార్టీలతో అంగీకారం ఇంకా కుదరవలసి ఉందని శ్రీ కళ్యాణసుందరం చెప్పారు.

వచ్చే రెండు నెలల్లో తిరుచిరాపల్లి, తిరువూరు, కోయంబత్తూరు, మాయవరం, నాగపట్టణం, అరువుకోట్టై, దిండిగల్, పైనంబాడి, తిరువన్నామలై, కోలాచెల్ మునిసిపాలిటీలకు ఎన్నికలు జరుగనున్నాయి.

— — —:o:— — —

పంచాయితీ గ్రూపు ఎగ్జిక్యూటివ్‌అధికార్లు

తనిగిరి తాలూకాలో శిక్షణ

కనిగిరి, అక్టోబరు 25: ఒంగోలు జిల్లా కనిగిరితాలూకాకు సంబంధించిన వెలిగండ్ల కనిగిరి బ్లాక్‌లోని, గ్రూపు ఎగ్జిక్యూటివ్ అధికారులకు కందుకూరు, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీ వి. రంగయ్యనాయుడు అధ్యక్షతన పంచాయతీ పరిపాలకు సంబంధించిన అంశములలో, శిక్షణ ఇచ్చారు.

గ్రామ పంచాయతీ చట్టములో పొందుపరచబడిన అన్ని సెక్షన్‌లు పంచాయతి నిబంధనలు పంచాయతి అభివృద్ధికి తీసుకొనదగు చర్యలు పంచాయతి వనరులు, ఆదాయాభివృద్ధికి యెట్లా కృషి చేయవలెను మొదలుగాగల విషయములను, వివరించారు. గ్రూపు ఎగ్జిక్యూటివ్ అధికార్లు గ్రామ రాజకీయాలతో, సంబంధములేక నిష్పక్షపాతముగా, నిజాయితీగా సమర్థవంతంగా, పంచాయతి పరిపాలనము అమలు పరచవలసినదిగా కోరారు.

UNION PUBLIC SERVICE COMMISSION

I.A.S. ETC. EXAMINATION, 1970

The Union Public Service Commission have cancelled the examination in European History held on 12th October, 1970 for the above examination and have decided to hold re-examination in that paper. The re-examination will commence at 10.30 a.m. on 6th November, 1970. Intimation to each candidate to take the re-examination at the Centre indicated in the Admission Certificate already sent to him, has been sent by Registered letter; the change, if any, in the venue of re-examination at each centre has been indicated in that letter. Any candidate who has offered European History and has not received intimation of re-examination should get in touch with the Secretary, Union Public Service Commission, New Delhi-11, immediately.

భారత ప్రభుత్వము

నీటిపారుదల & విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖ

బైరా—సైలా హైడ్రో యెలెక్ట్రిక్ ప్రాజెక్ట్ హిమాచల్ ప్రదేశ్

సొరంగములు మరియు సర్జిషాఫ్ట్ నిర్మాణము

నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు బైరా—సైలా హైడ్రో యెలెక్ట్రిక్ ప్రాజెక్ట్ హిమాచల్‌ప్రదేశ్‌కు సంబంధించిన లూ క్రింది నిర్మాణపు పనులుచేయుటకై ఎగ్జిక్యుటివ్ ఇంజనీరు, బైరా—సైలా హెచ్. ఇ. ప్రాజెక్ట్, చంబా, హిమాచల్ ప్రదేశ్ వారిచే ఆందుకొనబడును. పదరు టెండరు ఫారములు టెండరు డాకుమెంట్లు యందు గలవు.

(గ్రూప్ I: [1] బైరా పాండేజి నుండి సర్జిషాఫ్ట్ వరకు 7730 మీటర్ల పొడవు 4.75 మీటర్ల వ్యాసము గల హెడ్‌రేస్ టన్నల్ మరియు 4 మీటర్ల వ్యాసము, 760 మీటర్ల పొడవు గల అడిట్ టన్నల్ [2] 430 మీటర్ల పొడవు 2.75 మీటర్ల వ్యాసము గల సైలా ఫీడర్ టన్నల్ నిర్మించుట.

గ్రూప్ II: [1] బల్‌డే ఫీడర్ టన్నల్‌ను బల్‌డై వర్టికల్ షాఫ్ట్ నుండి బైరా పాండేజి వరకు 2.59 మీటర్ల "డి" ఆకారం టన్నల్ 5110 మీటర్ల పొడవు నిర్మించుట.

గ్రూప్ III: [1] సర్జిషాఫ్ట్ నుండి వాల్వు హౌస్ వరకు 200 మీటర్ల, సుమారు పొడవు 2.75 వ్యాసంగల పెన్‌స్టాక్ టన్నల్లు—3. [2] 10 మీటర్ల వ్యాసం 125 మీటర్ల లోతుగల సర్జిషాఫ్ట్, మరియు 6 మీ. వ్యాసము 40 మీటర్ల పొడవు గల అడిట్ టన్నల్ నిర్మించుట

గ్రూప్ IV: [1] కాఫర్‌డామ్ ఆప్ స్ట్రీము నుండి, బైరా లాక్ ఫీడర్, డౌన్‌స్ట్రీము వరకు 4.75 మీటర్ల వ్యాసము సుమారు 500 మీటర్ల పొడవు గల డై వర్టన్ టన్నల్ నిర్మాణము.

పై గ్రూపులన్నియు బైరా—సైలాహైడ్రో — ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు చంబా డిస్ట్రిక్టు, హిమాచలప్రదేశ్ [ఇండియా] వాటర్ కండక్టర్ సిస్టమ్‌కు సంబంధించిన పనులు. ఈ అన్ని గ్రూపుల పనుల విలువ సుమారు రు. 582.30 లక్షలు.

గ్రూపు వారి వివరములు :—

గ్రూప్ I రు. 387.50 లక్షలు

గ్రూప్ II రు. 114.00 లక్షలు

గ్రూప్ III రు. 52.80 లక్షలు

గ్రూప్ IV రు. 28.00 లక్షలు

2. కాంట్రాక్టుకు సంబంధించినట్టి వివరములు డ్రాయింగులు వ్యయముగా రాంగం చెల్లించిగాని లేక మనియార్డరు పంపిగాని పొందవచ్చును. పైనాలుగు, గ్రూపులకు ఒక్కొక్క సెట్టునకు రు. 100 [తిరుగు జమరాదు] చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఆఫీసు నుండి తేది 2—11—70 నుండి 25—11—70 వరకు రెండు దినములు కలిసి, ఆఫీసు పని దినములలో, వేళలలో పొందవచ్చును.

3. టెండర్లతో రు. 20.000 ఎర్నెస్టు సొమ్ము క్రింది అడ్రస్సు పంపవలెను.

4. ఈ టెండరులకు సంబంధించిన పనులు పూర్తి చేయుటకు కాలపరిమితి.

గ్రూప్ I అక్టోబరు 1973

గ్రూప్ II మార్చి 1974

గ్రూప్ III అక్టోబరు 1973

గ్రూప్ IV ఫిబ్రవరి 1972

5. కంట్రాక్టులు మంజూరు చేయు విషయములు గ్రూప్ I, గ్రూప్ III మరియు గ్రూప్ IV ఒక సెట్టుగా తీసికొని ఒకే కంట్రాక్టరునకు యివ్వబడును. ప్రతి టెండరరు ఒక సెట్టునకుగాని లేక యీ క్రింది అన్ని సెట్టులకు గాని టెండర్లు పంపవచ్చును.]1] గ్రూప్ I, III, IV. 2] గ్రూప్ II, [3] గ్రూప్ I, II, III, IV.

6. టెండర్లు తేది 25—11—70 సా. 5 గంటల వరకు జారీ చేయబడును. తేది 2—12—70 సా. 5 గంటల వరకు ఎగ్జిక్యుటివ్ ఇంజనీరు వారి ఆఫీసులో అందుకొనబడి, తేది 3—12—70 ఉ. 11 గంటలకు బహిరంగముగా టెండర్లు తెరువబడును.

davp 580 (125)/70

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.00 మ. 1.50. సా. 7.00 ఆంగ్లంలో వార్తలు: ఉ. 7.40 8.15 మ. 1.30. సా. 6.00 రా. 9.00, 10.30.

మంగళవారం, అక్టోబరు 27

హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ:—6.25 వందేమాతరం 6.30 భక్తిరంజని 7.15 అమరవాణి 7.40 సూక్తి ముక్తావళి 7.50 స్తుతిమాల 8.30విజయవాడవరె.

మ:— 11.45 ఉన్నత పాటశాలలకు 12.05 చిత్రసీమ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 చిత్రసీమ 2.00 లేత సంగీతం

సా:—5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 వెలుగుబాట 7.30 వయొలిన్ 8.00 పరిచయ పత్రం 8.30 మీరు కోరినపాటలు 9.15 భారత్‌భారతి (విజయవాడ నుండిరిలే) 9.30 విజయవాడవరె10.35 జనగణమన.

హైదరాబాద్ -బి

కడప:—33.3 మీ

విశాఖపట్నం:—322.6 మీ

సా:—5.55 నుండి రా:—10.35 వరకు.

(217.4 మీ)

ఉ:—6.30 వందేమాతరం 6.45సుగమ సంగీత్ 7.00 వి. ఎ. మసారె : సితార్

మ:—2.00 లాల్‌గిరిజీ : తబ్లా 2.10 లాల్‌గిరిజి : తబ్లా 2.30 స్త్రీల కార్యక్రమం

రా:— 7.00యువభారతి 8.00రూపకం 8.15 సితార్ 9.00 చిత్రవట్‌కి 10.35 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తిరంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 పాలం వనులు 7.15 అమరవాణి 7.30వాద్యబృందం 7.45 సంగీత శిక్షణ 8.00వయొలిన్.

మ:—11.45 ఉన్నత పాటశాలలకు 12.05 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 పసిడి పంటలు.

సా:—5.30 వయొలిన్ 5.55 స్థానిక వ్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు6.15 పురాణ కాలక్షేపం 6.25 వ్యవసాయదారులకు 6.30 కల్పలత 7.15 వంటసీమలు 7.45 యువభారతి 9.15 భారత్ భారతి 9.30 భక్త మార్కండేయ 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

(416.7 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.45 సంగీ

సంగీతసాధకులు, స్వరభావాత్మకులు సంగీతదర్శకుడు శంకర్-జైకిషన్ చెప్పుచున్నారు

"మంజుల మాణిక్య నాదంగల ఒకే ఒక 2 బ్యాండుల ట్రాన్సిస్టర్ జి.ఇ.సి. జిప్సీ ఎంతో మధుర నాదమునివ్వగలదు"

స్వరమాధుర్యమునకు విశారద కలిగిందని ట్రాన్సిస్టర్లకే నిజమైన ట్రాన్సిస్టర్. అందుకే శంకర్ జైకిషన్ వంటి సంగీత నిపుణులు జిప్సీయొక్క మంజులమాణిక్య నాదమును మెచ్చుకుంటారు. ఈ మంజుల మాణిక్య నాదమునకు రహస్యం: స్పీకరు మరియు క్యాబినెట్‌తో సర్క్యూట్‌యొక్క అద్వితీయమైన మేళవింపే 'మంజుల మాణిక్య నాదం'యొక్క జన్మ రహస్యం. తదితర విశిష్టతలు— పెద్ద శబ్దము నిచ్చే పెద్ద స్పీకరు (ఇటి మోడల్సు అన్నిటిలో ఇదే పెద్దది.) అత్యధిక సూక్ష్మ గ్రహణశక్తిగల అంతర్నిర్మితమైన ఫెర్రైట్ ఏరియర్: దూరపు కేంద్రమును కూడ గ్రహించుటకై ఇయటి ఏరియర్ కొరకు సాకెట్: మరియు అదనపుశక్తి (4 టార్చి సెల్సు)

ప్రతి "జిప్సీ" కి వెన్నెముక ప్రపంచ ప్రఖ్యాతమైన G.E.C. సాంకేతిక పరిజ్ఞానము

రాజ్ కపూర్ యొక్క ఫిలిమ్ "మేరా నామ్ జోకర్" యందలి శంకర్ జైకిషన్ యొక్క క్రొత్త లోక ప్రియమైన పాటలు వినండి.

లింటాస్-GEC. 10320 TL

Trade Mark G.E.C. Permitted user—The General Electric Company of India Limited

సరసమైన కొత్త పరికరాలు మీద ఆంధ్రప్రదేశ్‌లో. వాయిదాల మీద చెల్లింపు పద్ధతిలో కూడా లభించును

ఉత్తరప్రదేశ్‌లో ప్రజాస్వామ్య విజయం

తెనాలి సభలో శ్రీ లచ్చన్న ఉద్ఘాటన

(స్వకీయ విలేఖరి)

తెనాలి, అక్టోబర్ 25 : తెనాలి మునిసిపల్ కార్యాలయం వద్ద శాసనమండలి సభ్యులు శ్రీ కె. రోశయ్య అధ్యక్షతను స్వతంత్ర పార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగినది. ఏజెన్సీ ప్రాంతాలనుండి స్వతంత్రపార్టీ కార్యకర్తలు, రైతు ప్రముఖులు అనేకమంది సభలో పాల్గొన్నారు. ప్రథమంలో పట్టణ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ చుండూరి హనుమంతరావు నాయకులకు పూలమాలలు సమర్పించి స్వాగతం చెప్పారు. సభాధ్యక్షులు శ్రీ కె. రోశయ్య మాట్లాడుతూ ఎంతో కాలంగా ప్రజాస్వామ్య ప్రభుత్వం కావాలని ప్రయత్నిస్తుంటే ప్రధానమంత్రి ఇందిరాగాంధి కమ్యూనిస్టులతో కలసి ఆమె అధికారం రక్షించుకోవడానికి ప్రయత్నిస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లో తగిన గుణపాఠం నేర్పింది. గవర్నరు బి. గోపాలరెడ్డి ఇందిరాగాంధికి కీలుబొమ్మలాగా ప్రవర్తించాడు. ప్రజాస్వామ్యానికి తిలోదకం యిచ్చారు అన్నారు. తరువాత శాసనసభ్యుడు శ్రీ యడ్లపాటి వెంకటరావు మాట్లాడుతూ 22 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలో విద్యా వైజ్ఞానిక సౌకర్యాలు కలుగజేస్తామని ప్రభుత్వం చెప్పింది. గాని అది జరుగలేదు. అధికారం దుర్వినియోగం చేయడం జరుగుతున్నది. అనేక రకాలైన సమ్మెలు చేసి పేద ప్రజానీకానికి తగిన సౌకర్యాలు చేయడం లేదు అన్నారు.

ఏక కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సిద్దవటోయ్య మాట్లాడుతూ ప్రస్తుతం బాంగ్లాదేశం క్లిష్టపరిస్థితిలో ఉన్నది. కమ్యూనిస్టు విధానాలను వ్యతిరేకిస్తున్నవారిని అభివృద్ధి నిరోధకులుగా ఇందిరాగాంధి భావిస్తున్నది. హఠాత్తుగా కాంగ్రెసును విచ్ఛిన్నం చేసింది. త్యాగం చేయకుండా పదవి అట్టిపెట్టింది గాని, ఆమె తండ్రి పండిత నెహ్రూకూడా సోషలిజం తీసుకు రాలేక పోయినారు. ఇందిరాగాంధి తమ అధికారాన్ని శాశ్వతంగా పెట్టుకోవాలని ఎన్నో కుతంత్రాలు పన్నుతున్నది. ఆంధ్ర ప్రభుత్వంలోని మంత్రులు మాత్రం వారికి కావలసిన వారికి ఉద్యోగాలివ్వడం తప్పని కోర్టు తీర్పులిచ్చినా తమ పదవులు వదలరు. శ్రీ తిమ్మారెడ్డి వ్యవసాయ మంత్రిగా నుండి ఎరువులు కోటి రూపాయలు వరి అయిన లెక్కలు చెప్పలేదు. అధికార దుర్వినియోగం జరుగుతున్నది. యీ ప్రభుత్వం అవినీతికి పాల్పడినది. ఇందిరాగాంధి కొత్త కాంగ్రెసును పెంచుకోవడానికి విరోధులు [illegible] ఘోరంగా జరుగుతున్నది. అంతరాత్మ ప్రబోధంతో కాంగ్రెసును నాశనం చేసింది. ప్రజాస్వామ్య శక్తులంతా ఏకం కావాలి అన్నారు.

[illegible] శ్రీ సమ్మపేటి కోటేశ్వరరావు (జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) అధ్యక్షులు మాట్లాడుతూ అధికారం నాయకత్వం ప్రజలలోనుండి [illegible] నైనుండి ఊడిపడిన నాయకత్వం [illegible] కాలం చెల్లినది అన్నారు. శ్రీ పి. రాజ [illegible] యుడు —ఎం. ఎల్. సి., శ్రీ మంకర [illegible] యుడు మొదలగువారు మాట్లాడిన [illegible] ఆంధ్ర స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ [illegible] అన్న మాట్లాడుతూ, దేశ కాల పరిస్థితులు రోజు రోజు మారుతున్నది. ఉత్తర ప్రదేశ్ వ్యవహారంలో ప్రధానమంత్రి ఇందిరాగాంధి ఎంతో గర్వంతో ప్రవర్తించింది. [illegible] గర్వభంగం అయినది. కొత్త కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు కూడా గర్వభంగమైనది. ప్రజాస్వామ్యం విజయం సాధించింది. అనేకమంది పత్రికాధిపతులు కూడా తమ సంతోషాన్ని తెలియజేశారు. రాష్ట్రపతి ఆత్మ పరిశోధన చేసుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని ఎవ్వరూ కదల్చలేరు. ప్రజాస్వామ్యానికి ద్రోహం చేయడం ఇందిరాగాంధి కొత్త కాంగ్రెసు మానుకోవాలి. రాజ్యాంగ చట్టం మార్చాలనే కమ్యూనిస్టుల ఆండజేరి, ఎంతో [illegible] వైపుకువున్నది. నిరంకుశత్వం [illegible] కాలం సాగదు. 1972 సంవత్సరంలో [illegible] మారే సూచనలుకన్పిస్తున్నవన్నారు. [illegible] శ్రీ ధావులూరి సోమశేఖరరావు వందన సమర్పణ చేశారు.

—:o:—

ముద్దాపురంలో పశువుల ఆసుపత్రి

గ్రామస్థులచే భవననిర్మాణం

గణపవరం, అక్టోబర్ 25: పశ్చిమ గోదావరి జిల్లా గణపవరం పంచాయతీ సమితిలోని ముద్దాపురం గ్రామంలో, గ్రామస్థులచే నిర్మించబడిన పశువుల ఆసుపత్రి భవనానికి శ్రీ కె. ఉమాపతి, పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు ప్రారంభోత్సవం చేశారు. ఈ భవన నిర్మాణానికి కావలసిన సొమ్ము మొత్తం రు. 20,000 ప్రభుత్వ సహాయము లేకుండా గ్రామ ప్రజలే పూర్తిగా భరించారు. ప్రభుత్వమువారు ఒక పశువుల డాక్టరును ఈ ఆసుపత్రికినియమించారు. ఆసుపత్రికి కావలసిన పరికరములు, మందులు వగైరాలుకూడా గ్రామస్థులు ఇచ్చారు.

ముద్దాపురం గ్రామంలోనే నిర్మించబడిన అప్పర్ ప్రాథమిక పాఠశాల భవనముకు శ్రీ జాపల్లి వెంకట్రామయ్య, పశ్చిమ గోదావరి జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు ప్రారంభోత్సవం జరిపారు. ఈ భవనానికి రు. 14,000 లు ఖర్చు అయింది.

ఈ గ్రామములోనే శ్రీ గన్నమనేని సత్యనారాయణమూర్తి, ఎం. ఎల్. సి. పంచాయతీ గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ భవననిర్మాణానికి రు. 20,000 లు అవుతుంది. ఇందులో సగము పంచాయితీసమితి వారు, మిగిలిన సగము పంచాయతివారు భరిస్తారు.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు శ్రీ గన్నమనేని సత్యనారాయణమూర్తి ఎం. ఎల్. సి. అధ్యక్షత వహించారు. జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులుగారు, ప్రజల విరాళములతో ఇన్ని కార్యక్రమములు, చేపట్టి అమలుజరుపుతున్నందుకు గ్రామస్థులను అభినందించారు. శ్రీ కె. ఎల్. దత్తుకూడా ప్రసంగించారు.

శ్రీ కూచిపూడి రామారావు, గ్రామసర్పంచ్ స్వాగతం పలుకగా, శ్రీ ముళ్ళపూడి వెంకట కృష్ణారావు గ్రామ మునసబు వందన సమర్పణ చేశారు.

—:o:—

కర్నూలులో స్టేడియం నిర్మాణం

జిల్లాకలెక్టరు ప్రభృతులచే స్థలపరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కర్నూలు, అక్టోబరు 25 : కర్నూలు పట్టణంలో స్టేడియం నిర్మాణానికై స్థల నిర్ణయంకోసం పట్టణంలోని మునిసిపల్ గ్రౌండు, కర్నూలు క్లబ్బు దగ్గరవుండే స్థలాన్ని జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారతరెడ్డి, రాష్ట్ర క్రీడా మండలి అధ్యక్షుడు శ్రీ ఆర్. రామచంద్రారెడ్డి, అఖిలభారత ఈత అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ జిలాని, ఇంకా తదితర అధికారులతో తిరిగి పరిశీలించారు. తర్వాత జిల్లా క్రీడా మండలి స్థల నిర్ణయం చేయవలసినదిగా కోరారు.

రాష్ట్ర క్రీడామండలి అధ్యక్షుడు శ్రీ ఆర్. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, కర్నూలు పట్టణంలోని వారికి పోటీ, క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్ ఆటలకు తర్ఫీదు చేయుటకుగాను రాష్ట్ర క్రీడామండలిసంస్థ ఆధునికజ్ఞులైన క్రీడాకారులను పంపగలమని అన్నారు.

అఖిలభారత ఈత సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జిలానీ మాట్లాడుతూ, కర్నూలు పట్టణంలో నిర్మిస్తున్న ఈతకొలను అంతర్జాతీయంగా ఈత పోటీలు జరుగడానికి వీలుగా ఆధునిక పద్ధతులతో, అతినైపుణ్యంతో నిర్మాణం జరుగుచున్నది అని అన్నారు.

మార్కెట్ యార్డు

కర్నూలు మార్కెటుయార్డు అభివృద్ధికి గాను 20 ఎకరాల భూమిని తీసుకుని ఇంకా దుణాలను నిర్మించుటకుగాను ప్రభుత్వం ఋణంగా ధనాన్ని సహాయం చేయాలని రాష్ట్ర మార్కెట్టు కమిటీ శాఖా మంత్రి శ్రీరామచంద్రరావు కర్నూలు మార్కెట్టు కమిటీ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య కోరారు.

కర్నూలు మార్కెట్టు కమిటీకి రాయలసీమ అభివృద్ధి నుండకలినుండి కూడా ఆర్థిక సహాయం చేయాలని కూడా మంత్రిని శ్రీరామయ్య కోరారు. (స్వ.వి.)

—:o:—

చీరాల తాలూకాకు మంజూరు తాకిడి

రైతులకు సహాయం కోసం అభ్యర్థన

చీరాల, అక్టోబరు 25 : భారీ వర్షాల కారణంగా మెట్ట తాలూకాల నుంచి వచ్చిన నీటి తాకిడివల్ల చీరాల తాలూకా వరదకు గురయిందని ఒంగోలు జిల్లాపరిషత్ కో—ఆప్టెడ్ సభ్యుడు శ్రీ గొట్టిపాటి ఆనందరావు తెలియజేస్తున్నారు. కొమ్మనూరు కాలువకు పలుచోట్ల గండ్లు పడినాయి. వరద తాకిడివల్ల నష్టపడిన రైతులకు ప్రభుత్వం తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

జనవరిలోనే మరమ్మతులు ప్రారంభించి వాటిని సకాలంలో పూర్తి గావించి రైతులకు తోడ్పడాలని ఆయన కోరారు.

హరిజనులకు గృహ నిర్మాణం

శ్రీ పెరుమాళ్ళు వివరణ

రాజమండ్రి, అక్టోబర్ 25 : ఆంధ్రప్రదేశ్ సంఘ సంక్షేమ— హరిజనాభ్యుదయ శాఖ మంత్రి శ్రీ దానరి పెరుమాళ్ళుకూ, రాజమండ్రిలో శాసనసభ్యుడు శ్రీ బత్తిన సుబ్బారావు అధ్యక్షతను విక్రమపాలెంలో స్వాగతం చెప్పారు.

మంత్రి శ్రీ పెరుమాళ్ళు తమ ప్రసంగంలో హరిజనులకు ఇండ్ల స్థలములు సేకరించుటకు గాను ఒక కోటిరూపాయలు, ఇండ్లనిర్మాణ పథకానికి రు. 50 లక్షలు ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయించింది. అని చెప్పడించారు. హరిజనుల ఆర్థిక, సాంఘిక, విద్యాభివృద్ధికి ప్రభుత్వం దీక్షతో అనక్తితో కృషి చేస్తున్నదని చాల వివరాలు చెప్పారు.

వెనుకబడిన కులాలవారూ, హరిజనులూ, హరిజనక్రైస్తవులూ సభకు చాలా హెచ్చుగా హాజరయారు.

అధ్యక్షుడు శ్రీ బత్తిన సుబ్బారావు తూర్పు గోదావరిలో నివేశన స్థల సేకరణ చాలా కఠినమైన పని అనీ, అందుచేత జిల్లాకు ఎక్కువ మొత్తం కేటాయించబడాలనీ విజ్ఞప్తి చేశారు. లంకభూములు అనేక సంవత్సరాలుగా వ్యవసాయంచేస్తూ పెన్షనీలు కట్టుకుని కూడా సంటలు పండిస్తూ ఉన్న హరిజనులకు ఆ భూములు దాఖలు చేస్తూ పట్టా లిప్పించాలని కోరారు.

పశ్చిమ గోదావరి వాసి శ్రీ చెర్లోలు వెంకటసుబ్బారావు చిరకాలం ఆనాదరణలో చూడబడిన మాల—మాదిగలకు హరిజనులనే నామకరణమిడి గాంధీజీ వారి అభివృద్ధికి చిరస్మరణీయమైన కృషి చేశారన్నారు. గాంధీజీ ప్రభోదాన్ని ధ్యేయంగానిర్వహిస్తూన్న ప్రస్తుత రాష్ట్రప్రభుత్వానికి హరిజనులు తమ సంపూర్ణ మద్దతు లివ్వాలనీ యితర పార్టీలు చెప్పే కల్లబొల్లి మాటల నరకు చేయవద్దనీ హెచ్చరించారు.

పట్టణ—తాలూకా హరిజన, క్రైస్తవుల తరపున శ్రీ జాన్ వినతి పత్రము సమర్పిస్తూ నివేశన స్థలాల మంజూరు, గృహ నిర్మాణ సహాయం ఆవశ్యకత గురించి విన్నవించారు.

రాజమండ్రి కోటిలింగాల హరిజనపేట జనాభా పెరుగుదల దృష్ట్యా ఆ పేటకు చేరియున్న కోటిలింగేశ్వర ఆలయ భూమి ప్రస్తుతం కలవ అడితీలకు అద్దెకిస్తున్న ఆరు ఎకరములూ సేకరించి నివేశన స్థలాలుగా తమకు మంజూరు చేయించాలని ఆ పేట వాస్తవ్యుల తరపున శ్రీ దంతమాల వెంకన్న వినతి పత్రం సమర్పించారు.

కంబాలపేట హరిజనుల పక్షాన మునిసిపల్ కవున్సిలరు డాక్టరు తలారి వెంకటరత్నం నివేశన స్థలాల గురించే విన్నవించారు.

రాష్ట్ర లెదరు బోర్డు, జిల్లాపరిషత్తు సభ్యుడు శ్రీ యార్లగడ్డ జనార్దనరావు ప్రభుత్వం కలిగిస్తున్న సదుపాయాలకు ప్రభుత్వానికీ, మంత్రి శ్రీ పెరుమాళ్ళుకూ, శాసన సభ్యుడు శ్రీ బత్తిన సుబ్బారావు కృతజ్ఞత తెలిపారు.

జిల్లా సాంఘిక సంక్షేమాధికారి నివేశన స్థలాల సేకరణ ఈ జిల్లాలో ఇంతవరకు సంతృప్తిగానే జరిగింది గాని ఆ వాడలలో రహదార్లు, మంచినీటి వసతు ఏర్పాటు కావాలన్నారు.

బివన్ కె. విజయరత్నం హరిజన క్రైస్తవ మతాంతీకరులకుకూడా హరిజనులతోబాటు యీ సదుపాయాలు కల్గించాలన్నారు.

మంత్రి శ్రీ పెరుమాళ్ళు వీనర్పు కాలనీలో రెవరెండు ప్రశాంతకుమార్ నిర్వహించే అనాథ శరణాలయ ఆవసీతులకు మాతన వస్త్ర ప్రదానం చేసి కాకినాడ వెళ్లారు. (స్వ.వి.)

—:o:—

పిడిపికొండ అటవీ ప్రాంతం

కోట ఉరట్ల, అక్టోబరు 25 : ఆటవీ సర్వో సంఘ సభ్యులు శ్రీయుత సుబ్బయ్య, శ్రీ మాతా వెంకటనారాయణ, శ్రీ కె. భీమారావులు, పత్రికా విలేఖరులు కోటఉరట్ల బ్లాకులో తమ పర్యటన సందర్భముగ బ్లాకు సమాచార కేంద్రము సందర్శించారు. బి. డి. ఒ. శ్రీ కె. సత్యనారాయణరాజు వారికి స్వాగతం చెప్పారు. బి. ఏ. పి. ఆర్. ఒ. శ్రీ జి. సీతారామయ్య సమాచార కేంద్రములోని అంశముల గూర్చి వివరించారు. బ్లాకు, జిల్లా, రాష్ట్ర స్థాయిలకు సంబంధించిన ముఖ్య సమాచారముతో ఈ కేంద్రము అదర్శప్రాయముగనిర్వహింపబడుచున్నందుకు తమ హర్షాన్ని ప్రకటించారు.

ఆటవీ శాఖా మంత్రి, సర్వో సంఘ సభ్యులు. ఇంకా అనేక అధికార అనధికార ప్రముఖులు కోట ఉరట్లపిడిపికొండలోని "పిడిపికొండ, ఆటవీ ప్రాంతములోని వెదురు,జీడి, బూరుగు, టేకు తోటలను సందర్శించారు. ఇక్కడి తోటలకు ఆటవీ శాఖా మంత్రి అహ్మద్ షరీఫ్ గార్డెన్ అని నామకరణం చేస్తూ ఆటవీ శాఖలోని ప్రగతిని సభ్యులకు వివరించారు. ఆటవీ శాఖోద్యోగులకు వివిధ స్థాయిలలోను గల యిబ్బందులనుపేర్కొంటూ వారికి వేతనాలు పెంచవలసిన ఆవశ్యకతను వక్కాణించారు. సభాధ్యక్షులు పూలసుబ్బయ్య మాట్లాడుతూ, ఈ రెండు మూడు రోజుల పర్యటన అనంతరం ఆటవీశాఖ నిర్వహణకు సంబంధించివారు అనేక విషయాలు తెలుసుకున్నామని చెబుతూ, ఆటవీ శాఖాభివృద్ధిని కొనియాడారు. శ్రీ మారి నారాయణ మాట్లాడుతూ శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజ నిజమైన దేశభక్తులని, వారి సంస్థానంలో ఆటవీశాఖ బహుముఖ అభివృద్ధి చెందిందన్నారు.



కణుపూరు కాలువకు నీరు వదలినతర్వాత కుడిగులచి, సివిల్ సరఫరామంత్రి శ్రీ ఆనెం సంజీవరెడ్డి, మధ్యరకం నీటి వనరులశాఖ మంత్రి శ్రీ కొండా వారవరెడ్డి ప్రారంభోత్సవం సూచించే ఫలకం ప్రక్కన నిలబడివున్నటి దృశ్యం.

కంచికచర్ల సమితిలో పశు పోషణకు ప్రోత్సాహం

అధికోత్పత్తికి రైతులకు ఎరువుల సౌకర్యం

కంచికచర్ల, అక్టోబరు 25: కృష్ణాజిల్లా కంచికచర్ల పంచాయితీ సమితి స్థానాలు సంఘములు సమితి అధ్యక్షులు శ్రీ చింతావెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమయ్యాయి.

సమితి ప్రాంతములో అధికోత్పత్తికి రైతులకు అప్పుగా పంచిన రసాయనిక ఎరువుల నిలువ మొత్తం రు 1,52,000 ఆమోదించారు. 75 ఎకరములు పరిసరము నూతన పరివంగడపుల ముప్పోరి విత్తనములను లాభనష్టములలేని పద్ధతిలో సరఫరా చేసిన చర్యను ఆమోదించారు.

చేవల పెంపకమును అభివృద్ధి చేయుటకు పగము ఖరీదుపై 9 వేల చేపల్ని సరఫరా చేయుటకు వివిధ గ్రామములలో 20 కుటుంబములకు పగము ఖరీదుపై కోళ్ళు సరఫరా చేయుట ద్వారా కోళ్ళ పెంపక కేంద్రములను ఏర్పాటు చేయుటకు నిధులను మంజూరు చేశారు.

కేంద్రప్రభుత్వ భూగర్భ శాస్త్రజ్ఞుల పరిశీలన మేరకు కంచెల, గనిఅయ్యూరు, చెవిటికల్లు గ్రామములలో గొట్టపు బావులను తీయించుకొనగోరు రైతులకు జిల్లా పరిషత్ జనరల్ నిధులలోని 15 శాతం నిధి నుండి డబ్బు మంజూరు చేయుటకు పథకమును ఆమోదించారు.

పరసింహారావుపాలెం, ఏలూరు, కంచికచర్ల కంచెల, అల్లూరు, చెవిటికల్లు, గనిఅయ్యూరు గొట్టుముక్కల, గండేపల్లి, బత్తిపాడు గ్రామ మహిళా మండలులచే కోళ్ళ పెంపకమును ప్రోత్సాహించుటకు పగము ఖరీదుపై కోళ్ళను సరఫరా చేయుటకు సమితి నిధుల నుంచి డబ్బు మంజూరు చేశారు. గనిఅయ్యూరు గ్రామములో శిశువులకు వర్షిక్ సెక్షన్,చెవిటి కల్లు విభరీతపాడు గ్రామములో స్త్రీలకు కుట్టు కేంద్రములు ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు.

మెనుకబడిన జాతుల వారికి పాడిపశువుల కొనుగోలుకు ఒక్కొక్కరికి రు 500 చొప్పున 15 వేల రూపాయలను గొర్రెల కొనుగోలుకు ఒక్కొక్కరికి రు 400ల చొప్పున 4 వేల రూపాయలను మంజూరు చేశారు. ఈ మొత్తములో పగము జిల్లా పరిషత్ నిధులనుండి భరిస్తారు.

పెదకిలేపాడు, పాన్పవరం, వీరులపాడు, బోడవాడ గ్రామ హరిజన వాడలలో మంచి నీటి బావులను మరమ్మతు చేయుటకు నిధులను మంజూరు చేశారు.

—:o:—

ఉప్పాడలో జాలరుల కాలనీ

ఉప్పాడ, అక్టోబరు 25 : తూర్పు గోదావరిజిల్లా పి పురం పంచాయితీ సమితిలోని ఉప్పాడలో నాలుగు కుటుంబాల వారు నివసించడానికి వీలుగా ఉండే గృహాల నిర్మాణానికి జాలరులు రు 21 వేల విరాళం యిచ్చారు. తుపాను పీడితుల సహాయార్థంగా నిర్మించే గృహాల కానీ అది. తుపాను బాధిత సహాయ నిధి నుండి ప్రభుత్వం ఆరువేలు మంజూరు చేసిందని పిఠాపురం డిప్యూటీ తహసిల్దార్ చెప్పారు. తాలూకాలు ఉచితంగా స్థలాలు చేస్తున్నారు. నాలుగు కుటుంబాల వారు నివసించే బ్లాకుల నిర్మాణానికి మూడు వేలరూపాయలు అవుతుంది. 32 గృహాల నిర్మాణం పూర్తి అయింది. మారు గృహాల నిర్మాణం జరుగుతుంది.

—:o:—

హరిజనవాడలో ఆధ్యాత్మిక ప్రబోధం

చల్లపల్లి, అక్టోబరు 25 : కృష్ణా జిల్లా చల్లపల్లి గ్రామ హరిజనవాడలో గొంతాలమ్మ పండుగ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ శాఖావారు కంచి కామకోటి పీఠాధిపతులు ఆశీర్వదించి పంపిన వెంకటేశ్వర స్వామివారి లాకెట్లను, పటములను బంకుపు, అక్షతలు పంచిపెట్టారు. డా. మాగంటి రథకృష్ణశర్మ అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ పి. వి. రవణమూర్తి, శ్రీ జలసూత్రం రామమూర్తి ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ దేవరకొండ విద్యారణ్యశర్మ వందన సమర్పణ చేశారు.

పంచాయతీ ఉద్యోగుల వేతనాలు

ప్రభుత్వ వైఖరికి తీవ్ర నిరసన

విజయవాడ, అక్టోబరు 25 : పంచాయతీ ఉద్యోగుల వేతనాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి తీవ్ర నిరసన తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ జె. బి. కృష్ణదాస్ నేడిక్కింది ప్రకటన చేశారు :

రాష్ట్ర ప్రభుత్వంవారు ప్రభుత్వ జిల్లా పరిషత్ మరియు మునిసిపల్ ఉద్యోగులవేతనములు 19—3—69 నుండి పునర్వ్యవస్థీకరించి ఎప్పటో పత్రాలు జారీచేసి వుండిరి. కాని పంచాయితి ఉద్యోగుల వేతనములు పునర్వ్యవస్థీకరించుటకు, 21—4—70 గల జి. ఓ. యం. యస్. నెం. 198 లో చిత్తు నియమావళిని ప్రకటించి ఆరుమాసములైనప్పటికిని, రాష్ట్ర సంఘం ఎన్ని పర్యాయములు విజ్ఞప్తి చేసినప్పటికీ వేతనములను పునర్వ్యవస్థీకరించుచూ పత్రాలు ఇంత వరకు జారీ చేయక జాప్యము చేయుచున్నది. ప్రభుత్వం చూపుతున్న ఈ నిర్లక్ష్య వైఖరిని తీవ్రమైన నిరసించడమైనది. ప్రభుత్వం ఒక వైపు ప్రజాస్వామ్యవ్యవస్థలో వర్గ విభేదములు లేవంటూనే ఉద్యోగులను వర్గములుగా విభజించుట దురదృష్టకరము. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం పంచాయితీ ఉద్యోగుల వేతనములు ప్రభుత్వ, జిల్లాపరిషత్తు మరియు మునిసిపల్ ఉద్యోగులతో సమానముగా రి. 19—3—69నుండి వర్తింపు లగునట్లు ప్రకటించవలయును. లేనిచో పంచాయితీ ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తి నిర్మాణమవుతుందని ప్రభుత్వము గమనించవలయును.

—:o:—

శ్రీకాకుళం జిల్లా హరిజన సమావేశం

మంత్రి పెరుమాళ్ళుచే ప్రారంభం

శ్రీకాకుళం, అక్టోబరు 25 : స్వాతంత్ర్యానంతరం యీ 22 సంవత్సరాలలోను కాంగ్రెసు ప్రభుత్వాలే హరిజనులను మందుకు తీసుకుపోయాయని, ఉన్నత విద్య వరకు ఉచిత సౌకర్యం సమకూర్చాయని, విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశాయని అమదాలవలస ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన జిల్లా హరిజన సమావేశంలో ప్రారంభోపన్యాసం గావిస్తూ సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ దానరి పెరుమాళ్ళు చెప్పారు.

శ్రీ పోతుల గున్నయ్య ఎం. ఎల్. ఎ. అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు సిహెచ్. సుబ్బారావు, రెయ్యి చంద్రయ్య, బెండి అప్పల సూరిలు ప్రసంగించారు.

అమదాలవలసలో పి. డబ్ల్యు. డి. అతిథి గృహం నుండి మంత్రి దానరి పెరుమాళ్ళును, శాసనసభ్యుడు శ్రీ పి.గున్నయ్యను ఊరేగింపుగా గాంధి దీనబంధు ఆశ్రమ ఉన్నత పాఠశాలకు తీసుకు వెళ్లారు. మేనేజర్ డా. పి. కృష్ణమాచారి స్వాగతం చెప్పారు. బాలికల హాస్టలు మంజూరు చేయవలసిందిగా కోరారు. (స్వ.వి.)

—:o:—

గండిగుంటలో మంచినీటి సౌకర్యం

గండిగుంట, అక్టోబరు 25 : కృష్ణాజిల్లా ఉయ్యూరు సమితిలోని గండిగుంట గ్రామంలో మంచినీటి సరఫరాకు జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి ప్రారంభోత్సవం జరిపారు. సమావేశానికి శ్రీ పల్లారుపల్లి వాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు సర్పంచ్ శ్రీ నాదెండ్ల నారాయణ ప్రసాదరావు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు రు 16 వేలు విరాళంగా యిచ్చి ఉన్నారు.

కొత్తగూడెంలో కుటుంబ నియంత్రణ

కొత్తగూడెం, అక్టోబరు 25 : కొత్తగూడెంలో ట్యూబెక్టమీ శిబిరానికి సింగరేణి గనుల మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. విద్యాసాగర్ ప్రారంభోత్సవం జరిపారు. జిల్లా కలెక్టరు శ్రీ ప్రేమరాజ మాథుర్ అధ్యక్షత వహించారు. జిల్లా వైద్య అధికారి శ్రీ పి. కృష్ణారావు అతిథులకు స్వాగతం చెప్పారు. ఇలాంటి శిబిరాలను భద్రాచలం, ఎల్లందు వంటి చోట్ల ఏర్పాటు చేస్తామన్నారు.

శ్రీయుతులు ప్రేమరాజ మాథుర్, శ్రీ చేకూరి కాశయ్య, ఆర్. డి. వో. శ్రీ వినాయక్, డా. ఆంజనేయులు ప్రసంగించారు.

జిల్లా డిప్యూటీ వైద్య అధికారి శ్రీ ?. ఆంజనేయశర్మ వందన సమర్పణ చేశారు.

కందుకూరులో అష్టావధానం

కందుకూరు, అక్టోబర్ 25 : స్థానిక ప్రభుత్వ కళాశాలలో శ్రీ దేవరు అనంత పద్మనాభరావు అష్టావధానంచేశారు. సభకు శ్రీ జంధ్యాల లక్ష్మీనారాయణశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ ఎన్. వెంకటయ్య స్వాగత వచనాలు పలికారు.

పృచ్ఛకులుగా శ్రీయుతులు జె. శేషాచలశాస్త్రి, యం. నాగేశ్వర శర్మ, జె. సుబ్రహ్మణ్యం, బి.వి. ప్రసాదరావు, టి. అప్పయ్యశాస్త్రి, వీ.వి. బాలకృష్ణమూర్తి, కె. వెంకట నర్సయ్య, కె. నరసింహారావులు వ్యవహరించారు. అవధాని పృచ్ఛకులకు సముచిత సమాధానాలు చెప్పారు.

అవధానంతరం వద్యరూపంలో శ్రీయుతులు టి. అప్పయ్యశాస్త్రి, జె. శేషాచలశాస్త్రి, ఎం. నాగేశ్వరశర్మ, బి. వి. ప్రసాదరావులు వస్తుతించారు. అవధాని శ్రీ కళాశాల కులపతి శ్రీ టి.కె. కృష్ణస్వామి దుశ్శాలువతో సత్కరించారు.

కొత్తరకం వరి వంగడాలు

ఐ.ఆర్.8 కు మారుగా

బాపట్ల, అక్టోబర్ 25 : ఖరీఫ్ పంట కాలంలో ఐ.ఆర్. 8 వరిపైరు వేసి రైతులు ఎదురొక్కొంటున్న చిక్కుల దృష్ట్యా గుంటూరు జిల్లాలో వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు వంకజ, జగన్నాథ్ అనే రెండు రకాల కొత్త విత్తనాలను ప్రవేశపెట్టారు. ఇవి ఏ విధంగా ప్రకృతి వైపరీత్యాలకు తట్టుకొని రైతు ఆదరణకు పాత్రంగాగలిగింది చూడవలసి ఉంది.

పొన్నూరు సమితిలోని మునివల్లి, దొప్పలపూడిలో వీటిని సాగు చేస్తున్నారు.

వంకజ, జగన్నాథ్‌లు 155 రోజులలో ఫలసాయానికి వస్తాయి. తడిస్తే మొలకెత్తే ప్రమాదం అంతగాలేదు. వంకజ కొంత ముతకగా ఉంటుంది. జగన్నాథ్ ధాన్యం మేలిరకంది. వంటకు బాగుంటుంది జగన్నాథ్ రైతుల ఆదరణకు పాత్రం కాగలదని భావిస్తున్నారు.

—:o:—

అనంతగిరి సమితిలో సమాజాభివృద్ధి వారోత్సవం

అనంతగిరి, అక్టోబరు 25: విశాఖపట్నం జిల్లా అనంతగిరి సమితిలో సమాజాభివృద్ధి వారోత్సవాలు జరిగాయి.

ఉత్సవాల ప్రారంభం సందర్భంగా సమితి అధ్యక్షులు శ్రీ దారు సన్యాసిదొర, బి. డి. ఒ శ్రీ ఎ. అప్పారావులు ప్రసంగించారు. గిరిజన ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని వివరించారు.

అనేక గ్రామాలలో బీద గిరిజనులకు 300 ల చీరెలు, 300 ల దోవతులు, 400 ల దువ్వట్టు బి. డి. ఒ. పంచిపెట్టారు.

బొర్ర, అనంతగిరిలలో బీదలకుఅన్నదానం చేశారు.

—:o:—

జంగమహేశ్వర పురంలో వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు

గుంటూరు, అక్టోబరు 25 : గుంటూరు జిల్లా వల్లూరు తాలూకా బురబాల ఖానారు జంగమహేశ్వరపురంలో పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామివారికి శరన్నవరాత్రులు, బ్రహ్మోత్సవాలు జరిపారు. స్వామివారి ప్రతిష్టాది కార్యక్రమములు జరుపుటకు పుర ప్రముఖులు యోచిస్తున్నారు.

దినఫలం

మాతన వ్యవహారాలకు అక్టోబరు 26 సోమవారం—తిథివుంచిదికాదు. సాయంత్రం 5—17 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది. 27 మంగళవారం ఉదయం గం.7.36వరకు మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది. ప్రయాణాలకు: అక్టోబరు 26 సోమవారం —తిథి మంచిదికాదు. సాయంత్రం గం. 5.17 వరకు నక్షత్రం మంచిదికాదు. (వ్యతిపాతయోగం మంచిది)తరువాత సామాన్యం ((శ్రీవత్సయోగం మంచిది) 27 మంగళవారం—ఉదయం గం.7 36 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. రాత్రి గం.7.59 వరకు నక్షత్రం సామాన్యం (ధాత్రియోగం మంచిది) తరువాత మంచిది (సౌమ్యయోగ



అక్టోబరు 24 వ తేదీ సాయంత్రం సుమారు 4-45 గంటల సమయాంలో విజయవాడ బందరురోడ్డులో జరిగిన లారీప్రమాద దృశ్యం. లారీ ఢీకొనగా మరణించిన రిక్షాడ్రైవర్ శవాన్ని కూడా చూడవచ్చును.

సహకార సంస్థలపై ప్రభుత్వ అధికారాలు రిజిస్ట్రేషన్లకు బదిలీ

రాష్ట్రమంత్రుల సిఫార్సు: బలహీన వర్గాలకు అధికంగా తోడ్పడాలని కూడా సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 25: వ్యవసాయోత్పత్తుని అధికం చేయడంలోను, సమాజంలోని బలహీన వర్గాలకు సహాయం చేయడంలోను సహకార సంస్థలు హేమ్మ పాత్రను నిర్వహించాలని రాష్ట్ర సహకార శాఖామంత్రుల సమావేశం సిఫార్సు చేసింది.

సహకార చట్టాల క్రింద ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు గల అధికారాలను తిలలుంచడానికి వేరు వేరు ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయాలని యీ సమావేశం సిఫార్సు చేసింది.

ఈ మంత్రుల సమావేశం నేడు ముగిసింది. నేటి సమావేశానికి కేంద్ర ఆహార వ్యవసాయ, సహకార శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌ఆలీఅహమ్మద్ అధ్యక్షత వహించారు.

షెడ్యూల్డ్ కులాలకు, సమాజంలోని ఇతర బలహీన వర్గాలకు ఉద్యోగాలను, సౌకర్యాలను కలుగజేయడానికి సహకార సంస్థలు ప్రాధాన్యం ఇవ్వాలని యీ సమావేశం కోరింది.

సహకార సంస్థలు సాధించిన అభివృద్ధి పట్ల హర్షం తెలుపుతూ నాలుగవ ప్రణాళికలో సహకారోద్యమం వ్యాప్తికి తీసుకోవలసిన చర్యలను పరిశీలించారు. సహకార సంఘాలద్వారా ప్రస్తుతం స్వల్పకాల, మధ్యతరహా ఋణాల రు. 515 కోట్లు, దీర్ఘకాల ఋణాల రు. 140 కోట్లు అందజేస్తున్నారు. నాలుగవ ప్రణాళికలో స్వల్పకాల మధ్యతరహా ఋణాలను 750 కోట్లకు, దీర్ఘకాల ఋణాలను రు. 900 కోట్లకు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించారు. అయితే యీ లక్ష్యాలను మించి యీ ఋణాలను సహకార సంస్థలు యిచ్చేటట్లు చూడాలని యీ సమావేశం అభిప్రాయపడింది.

సహకార సంస్థలు ప్రస్తుతం రు. 583 కోట్లు విలువ గల వ్యవసాయోత్పత్తులను వ్యాపారం చేస్తోంది. నాలుగవ ప్రణాళికలో యీ సంఖ్యను రు. 900 కోట్లకు పెంచుటకు సహకార సంస్థల ద్వారా ప్రస్తుతం రు. 250 కోట్లు విలువ గల నిరుపులు, ఇతర సరకులు సంపిణీ జపుతున్నారు. ఈ సంఖ్యను 1973-74 నాటికి రు. 715 కోట్లకు పెంచాలని భావించారు.

నాలుగవ ప్రణాళిక కాలంలో 500లకు పైగా ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పుతారు.

కీటింగ్‌కు గడియారం బహూకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 25: ఆతిథి మర్యాదల విషయమై విధి నిర్వహణలో ఇక ముందు పొరపాట్లు జరుగకుండా వుండేందుకు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎల్. సోంధి (జనసంఘం) ఒక అలారం గడియారాన్ని ఢిల్లీలోని అమెరికా రాయబారి కెనెత్ కీటింగ్‌కు నిన్న బహూకరించారు.

శ్రీ కీటింగ్‌కు ఆయన ఒక లేఖ వ్రాస్తూ, ఈ గడియారానికి చిన్న మరమ్మతు జరుపవలసి ఉన్నందుకు విచారం వ్యక్త పరచారు. అయితే పాకిస్తాన్‌వంటి అమాయకమైన గ్రామీణప్రజల వంటి దేశాలకు మారణాయుధాలను సరఫరా చేయగలిగిన సాంకేతిక పరిజ్ఞానం గల అమెరికాలో ఈ గడియారం తయారైనందున, ఇది ఎలాంటి చిక్కులు మీకు కలుగజేయదని తాను భావిస్తున్నానన్నారు. కీటింగ్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ కొంతకాలం క్రితం తాను ఈ గడియారాన్ని న్యూయార్క్‌లో కొన్నానని శ్రీ సోంధి తెలిపారు.

పంజీ, అక్టోబరు 25: గోవా ప్రభుత్వం రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల లాటరీ టికెట్లను విక్రయాన్ని నిషేధించి, తమ ప్రజలకు ఇచ్చే బహుమతి మొత్తాలను పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ దయానంద్ బాండోద్కర్ నిన్నటి విలేకరులకు చెప్పారు.

అగ్రరాజ్యాలకు గిరి హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 25: అగ్రరాజ్యాలు తమ ఆయుధాలను ప్రపంచ దేశాలపై రుద్దడానికి ప్రయత్నించడాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి చెప్పారు.

ఇక్కడి విజ్ఞాన భవన్‌లో నిన్న సాయంత్రం జరిగిన ఐక్యరాజ్య సమితి రజతోత్సవ సమావేశంలో శ్రీ గిరి ప్రసంగిస్తూ ఇంకా యిలా చెప్పారు:

ఈ నాడు అంతర్జాతీయ సంబంధాలు ప్రజాస్వామ్య విధానాలకు వ్యతిరేకమైన దోరణిలో వున్నందువల్లనే ఐక్యరాజ్యసమితి బలహీనంగా వున్నది.

యుద్ధం, శాంతివంటి ముఖ్య సమస్యలపై నిర్ణయాలు తీసుకోవడంలో సమితిలోని అన్ని సభ్య దేశాలు సమానమైన పాత్ర నిర్వహించలేక పోతున్నవి. ఆర్థికాభివృద్ధి స్వాతంత్ర్యం, సార్వభౌమత్వ సమస్యలపరిష్కారం కాక పోవడానికి కూడా ఇదే కారణం.

నేటి ప్రధాన సమస్యలకు శాశ్వత ప్రాతిపదికపై పరిష్కారం సాధించబడాలంటే సమితిలోని అన్ని దేశాలు నిర్ణయాలు తీసుకోవడంలో నిష్పక్షపాతమైన పాత్ర వహించాలి.

సమితి నియమావళిని అన్ని దేశాలు సక్రమంగా పాటిస్తే శాంతి కొనసాగుతుంది. సమితి కూడా బలపడుతుంది. చిన్న దేశాలకు స్వాతంత్ర్య మివ్వాలని వలేర్ప్ ప్రకటం సమితి నేటి చరిత్రాత్మకమైన ప్రకటనను ప్రపంచ దేశాలు అమలు జరపాలని కోరుతున్నాను.

ప్రపంచంలో ఇంకా 45 చిన్న ప్రాంతాలలో 280 లక్షల మంది ప్రజలు (ఆఫ్రికా దక్షిణభాగం) దారిద్ర్యంలో మగ్గుతున్నారు. ఇది మానవ వాగారికతకు మచ్చగా వున్నది.

ప్రపంచంలో నిజమైన శాంతి, భద్రతను నెలకొల్పాలంటే రాజకీయ సమస్యలతో సమానంగా ఆర్థిక సాంఘికాభివృద్ధి సమస్యలకు కూడా ప్రాధాన్యమివ్వాలి.

ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతుల ప్రజలు పేదరికంలో మగ్గిపోవడమే నేటి ఉద్రిక్తతలకు కారణం. ఐక్యరాజ్య సమితి రెండవ ఆర్థికాభివృద్ధి దశాబ్దంలో ఎక్కువ దేశాల ఆర్థిక సమస్యలు పరిష్కరించడానికి ఇది తీవ్రంగా కృషి చేస్తున్నారు.

రాష్ట్రపతి పర్యటన

న్యూఢిల్లీ, అక్టోబరు 25: రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నవంబరు 1 వ తేదీ నుండి 7 వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ పర్యటిస్తారు.

కాఫీ టీచర్ల పదవుల రద్దుకు మేనేజిమెంట్స్ ఒత్తిడి

విద్యామంత్రి వెల్లడి: 5 వేల మందికి దెబ్బ కాగలదని ఉపాధ్యాయుల సంఘం విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 25: లక్షల్ట ఎక్రాట్లు, ఉపాధ్యాయుల చట్ట నిమ్నూరాలను గురించి నిన్న రాష్ట్ర ఆర్థ క్రాట్స్ టీచర్స్ అసోసియేషన్‌వారు ఉపాధ్యాయ కవుల్లో పరిశీలించు శ్రీ కొల్లారు కోటేశ్వరరావు, వి. భుజంగరావుగార్లు నాయకత్వమున సంఘాధ్యక్షులు శ్రీ ఎం. సూర్యనారాయణ, కార్యదర్శులు జి. సి. మస్తానయ్య తదితర ప్రముఖులు విద్యామంత్రి శ్రీ సి. వి. నరసింహారావు గార్కి మిన్న మెమోరాండం సమర్పించారు.

విద్యామంత్రిగారు క్రాఫ్టాస్టు లతిక్షిణేయ మని మేనేజిమెంట్లు ఒత్తిడి చేస్తున్నారని వారు మేనేజిమెంటు సానుభూతిని పొందేటట్లు కృషి చేయాలని, వారి యెడ ఆనకెంతో సానుభూతి గలదని, చెప్పారని సంఘ కార్యదర్శి శ్రీ మస్తానయ్య తెలియజేశారు.

డ్రాయింగు ఉపాధ్యాయుల ఎమ్మెల్యేలు ప్రస్తావన పందర్భముగా వేరే అర్టు మ్యూజియాన్ని పెట్టడంద్వారా డ్రాయింగు నేర్చవచ్చునని ప్రతిపాదించినట్లు తెలియ చేశారు.

ఈ సందర్భముగా అచ్చటనున్న కృష్ణా జిల్లా సంయుక్తాధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావుగారు క్రాఫ్ట్ పోస్టులు ఎత్తివేయాలని ఈ ఉపాధ్యాయులకు హాయ్యరు గ్రేడు, సెకండరీ గ్రేడు ట్రయినింగు నిచ్చి ఆ ఉపాధ్యాయులుగా మార్చాలని అభిప్రాయం తెలిపినారు. ఇది సానుభూతితో పరిశీలించాల్సిన సమస్యయని ఉపాధ్యాయ ప్రతినిధులు అన్నారు

కొన్నిచోట్ల క్రాఫ్టుటగిన అభివృద్ధిని చెందకపోవడానికి తగిన వసతులు లేకపోవటం, సమాజంలో అవసరమున్నన నిధులను కేటాయించక పోవడమేగాని ఉపాధ్యాయులలోపం కాదని, నేడు దేశానికి వృత్తివిద్యలు అత్యావసరమని దేశ నాయకుల ప్రభోదాలు గమనించాలని తగిన మార్గాన్ని యోచించి అభివృద్ధి పరచాలని ఆశిస్తున్నారని ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుచున్నారు. వృత్తి విద్యలు అభివృద్ధి దేశాభివృద్ధికమన్యమైనవి, నేడిది రాష్ట్రములో 5 వేలమంది. ఉపాధ్యాయుల జీవనస్థితి సమస్య అని ప్రభుత్వమునుపోగు భూతితో పరిశీలించాలని వీరు విజ్ఞప్తి చేస్తున్నారు.

పంజీవరెడ్డి ఆరోపణలు

మంత్రి శ్రీ వెంకట్రావు ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 25: నియంతగా అధికారాన్ని చెలాయించి, దానిని కోల్పోయి, తిరిగి పదవిచేబట్టడానికి పూర్వ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి బస్టాటి రాష్ట్రమంతా పర్యటిస్తూ అభాండాలు అసత్య ప్రచారం సాగిస్తున్నారని, ఈ దుష్ట ప్రచారాన్ని ప్రజలు నమ్మరని లయు పరిశ్రమల మంత్రి శ్రీ గుర్రం చిన్న వెంకన్న నిన్న పత్రిక వారికి చెప్పారు.

ఆయన ఇలా అన్నారు:

"22 వ తేదీ ఆంధ్రపత్రికలో శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పినమాటలు చూసి నేను విస్మయం చెందాను. విచారం కూడా కలిగింది. తాను గాంధిగారి పత్యం అహింసలనువిలిపెట్టుటకు కంకణం కట్టుకున్నట్లు మాట్లాడడం సత్యదూరం. వారి హైకరి సామ్యవాద వ్యవస్థ స్థాపనకు అభివృద్ధికి నిరోధంగా వుంది. స్వరాజ్యం వచ్చినప్పటినుంచి ఇటీవలవరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలలో పెత్తందారుగా చెలాయించి ఇప్పుడు దానిని పూర్తిగా పోగొట్టుకున్నారు. ఇక ఆ అధికారాన్ని ఎలా అయినా రాబట్టాలని ప్రజలకు కల్లబొల్లిమాటలు చెప్పి నమ్మించాలని చూస్తున్నారు. ఈ పద్యవరకు ఆంధ్రదేశంలో నిజైక నిరంకుశంగా పరిపాలించారు. అప్పుడు తన హయాంలో జరిగిన ఆశ్రితపక్షపాతం, పదవులు డబ్బు ప్రలోభపెట్టి మనుష్యులను అకట్టించుకోడంలో ఎలా జరిగింది? ఈ హయాంలో కూడా అదే కొనసాగుతుందేమోనని అనుమానంతో ఆయన మంత్రులపై ఆరోపణలుచేస్తు వుంటారు.

"శ్రీ బ్రహ్మానందరెడ్డి నియంతకాదు. ప్రతిమంత్రి కూడా స్వాంతంత్ర్యవ్యక్తిత్వంతో కూడుకున్నవారు. సామ్యవాద సమాజం నైపుణ్యదీక్షాకంకణ బద్ధులైనవారు. కాబట్టి శ్రీనీలం సంజీవరెడ్డిగారి నియంతృత్వ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు, బంధుప్రీతి, అంచగొండితనం, కైపెన్సింగ్ పద్ధతి, పర్మిట్ల పద్ధతి ప్రభుత్వంలోనే ఆ విధానానికి స్వస్తి చెప్పడం జరిగిందని చెప్పుటకు సంతోషిస్తున్నాను. ప్రస్తుత కాలంలో ఉపన్యాసాలు, మోసాలకు కుట్రలకు, దగాలకు లోబడేయ్యే ప్రజలులేరు. ఈ ప్రభుత్వంపై ఆక్రమణం, అసంతృప్తి, అధికారం పోయినవారికి పుట్టిన తప్ప ప్రజలకు లేదు. ప్రధాన మంత్రి ఇందిరాగాంధి ప్రభుత్వం కమ్యూనిస్టులకు పన్నిహితం అని తోందని ఆరోపించే సంజీవరెడ్డిగారి గ్రామంలో ఈ మధ్య జరిగిన శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి వోట్లు వేలభిన్న తిక్కించేటన్ని పడ్డవని తెలుసుకుంటే, వారి కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారానికి ఎవరూ మోసపోజాలరు. పార్లమెంటు ఎన్నికలలో వారు ఎవరికి బస్సులు వాడుకున్నారో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకుంటే మంచిది.

విజయవాడ అమలాపురం బస్సు సర్వీసు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 25: నిన్నటి నుంచి రోడ్డు రవాణా సంస్థ వారు విజయవాడ అమలాపురం మధ్య సాధారణ పాసెంజరు బస్; సర్వీసులను నడపడం ప్రారంభించారు. ఇప్పుడు విజయవాడ నుంచి ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు, రావులపాలెం మీదుగా అమలాపురం చేరుకొంటాయి.

విజయవాడనుంచి ఉదయం 6.30 గంటలకు సాయంకాలం 4 గంటలకు బస్సులు బయలుదేరుతాయి. మొదటి బస్సు 12.30 గంటలకు సాయంకాలం బయలు దేరేబస్సు రాత్రి 10 గంటలకు అమలాపురం చేరుకొనటం జరుగుతుంది.

విజయవాడ నుంచి అమలాపురంకి బస్సు ఛార్జీ 7-40

రాజధానిలో చిక్కడ్‌పల్లినుంచి ఉస్మాన్ సాగర్‌కు రోడ్డు రవాణా సంస్థ వారు టి నుంచి ప్రతి ఆదివారం సెలవు రోజులలోను. చిక్కడ్‌పల్లి నుంచి ఉస్మాన్‌సాగర్‌కు, ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు.

ఈ బస్సులు నారాయణగూడ, హిమాయత్‌నగర్, లిబర్టీ, సెక్రటేరియట్ అక్బర్‌బాగ్, మహదీపట్నం, లంగర్‌హౌస్, నరసింగిల గుండా వెడతాయి. చిక్కడ్‌పల్లి నుంచి ఉస్మాన్‌సాగర్‌కు ఛార్జీ 90 పైసలు.

పర్సింగ్‌నుంచి ఎర్రగడ్డకు ఆదివారాలలో ఆర్. టి. సి. అధికారులు బస్సు సర్వీసును నడుపుతున్నారు. ఎర్రగడ్డలో బస్సు 11 గంటలకు, పర్సింగ్ నుంచి సాయంకాలం 5 గంటలకు బయలు దేరుతుంది.

బెంగాల్ లోతుఫానుకు ఏడుగురి మృతి

కలకత్తా, అక్టోబరు 25: కలకత్తాలోను తీర ప్రాంతాలలోను మొన్న సంభవించిన పెనుతుఫాను వలితంగా ఏడుగురు వ్యక్తులు మరణించారని అధికార పూర్వకంగా ప్రకటించారు.

ఇళ్లు, చెట్లుకూలి పడుటవల్ల ఈమరణాలు సంభవించాయి.

పరంగల్లు తాలూకా ఎస్. జి. ఓల సంఘం

పరంగల్లు, అక్టోబరు 25: పరంగల్లు తాలూకా తెలంగాణా ఎస్. జి. వోల సంఘం సర్వసభ్య సమావేశం యిటీవల జరిగింది. యీ దిగువ కార్యవర్గం ఎన్నికయింది. అధ్యక్షులు శ్రీ ఎస్. జగన్మోహనరావు, ఉపాధ్యక్షులు: శ్రీ పి. శంకరరావు, శ్రీ వి. వెంకటేశ్వరరావు, కార్యదర్శి: శ్రీ ఎం. సత్యనారాయణ సంయుక్త కార్యదర్శులు: శ్రీ ఎం. రామనాచారి, శ్రీ బి. వెంకటయ్య, కోశాధికారి: శ్రీ వి. సుధేందర్.

పారిస్, అక్టోబర్ 25: యుగోస్లావియా అధ్యక్షుడు టిటో, ఫ్రెంచి అధ్యక్షుడు జార్జిపాంపిడో మొన్నశుక్రవారం రెండు గంటలసేపు పారిస్‌లో సమావేశమయ్యారు. తదితర సమస్యలు గురించి చర్చించారు.

కావలెను
డిస్ట్రిబ్యూటర్లు
స్టాకిస్టులు / డీలర్లు
ఆయిలనూనె, సెనగనూనె, అల్లప్రయోగ అగ్నుకులను తీసుకుని, పెట్టెలలోకి నింపుటకు కావలసినవారు.
పూర్తి వివరములతో, లేఖలు వ్రాయగలరు.
మాతో సంప్రదించండి:
సెంటర్ ఇన్‌సెక్టిసైడ్స్ & ఫెర్టిలైజర్స్,
సాలిసాలా బొంబాయి-12



Shilpi BOB 21/70 Te

మధ్యప్రదేశ్ ప్రభుత్వము

మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీ

ఫలితములు

1970 అక్టోబరు 21 వ తేదీ బుధవారం సింధు టాకీస్, జైలాగర్, భోపాల్‌నందు జరుపబడిన మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీ పదకొండవ మిని డ్రా ఫలితములు వివరములు:—

ఒక మొదటి బహుమతి రు. 1,00,000 [అన్ని సీరీస్‌లకు కలిపి] P — 0149377

ఒక రెండవ బహుమతి రు. 20,000 [అన్ని సీరీస్‌లకు కలిపి] P — 0143621

పన్నెండు మూడవ బహుమతులు ఒక్కొక్కటి రు. 1,000

[M P, S & L సీరీస్‌లందు క్రొత్తదానిలో ఇవి]

M 0140560	P 0105590	S 0190699	L 0105749
M 0144335	P 0220003	S 0217466	L 0119966
M 0102192	P 0277452	S 0199293	L 0159873

ఎనభై నాలుగవ బహుమతులు ఒక్కొక్కటి రు 100

[M, P, S & L సీరీస్ ఒక్కొక్కదానిలో ఇరవై]

[M, P, S & L సీరీస్‌లో ఈ క్రింది అంకెలు తమ కడపటి నాలుగు అంకెలుగాగల టిక్కెట్లు]

M 0721 P 3859 S 2351 L 4980

తెయ్యిన్ని ఆరువందల ఐదవ బహుమతులు — ఒక్కొక్కటి రు. 50

[M, P, S & L సీరీస్ ఒక్కొక్కదానిలో నాలుగువందలు]

[M, P, S & L సీరీస్‌లో యీ క్రింది అంకెలు తమ కడపటి మూడు అంకెలుగాగల టిక్కెట్లు]

M 06	P 217	S 164	L 203
M 654	P 507	S 760	L 555

మధ్యప్రదేశ్ గజెట్‌నందు ప్రకటింపబడు ఫలితములే అధికారపూర్వకమైన డ్రా ఫలితములుగా గుర్తింపబడును.

పదకొండవ డ్రాలో హెచ్చు టిక్కెట్లు తీసుకొన్న ఏజెంట్లు లిస్టు:

పేరు మరియు అడ్రసు	బహుమతి మొత్తం
1. మెసర్స్ ఫ్రెండ్స్ డిస్ట్రిబ్యూటర్ లాటరీ, సుల్తానియా రోడ్, భోపాల్—1, ఎం. పి.	రు. 2,000
2. మెసర్స్ సింధియా ఎంటర్ ప్రైజస్, [లాటరీ డివిజన్] పోస్టు బాక్సు యోర్ విథా మోర్ పోస్టు ఆఫీసు, భోపాల్—2.	రు. 1,000

వి. జి. నిగమ్, డైరెక్టర్, ఎం. పి. స్టేట్ లాటరీస్.

ఎం. పి. స్టేట్ లాటరీలు మిని డ్రాలు

XII వ డ్రా తేది 8-11-70; XIII వ డ్రా తేది 24-11-70; XIV వ డ్రా తేది 10-12-70

ఈ మిని డ్రాలకు ఒక్కొక్కటికి 2 లక్షలు టిక్కెట్లు వంతున M, P, S & L సీరీస్‌లలో విడుదలచేయబడును.

మొదటి బహుమతి రు. 1,00,000 [అన్ని సీరీస్‌లకు కలిపి]

రెండవ బహుమతి రు 20,000 [అన్ని సీరీస్‌లకు కలిపి]

ఒక్కొక్క డ్రాలో యితర బహుమతుల సంఖ్య 1692

మొదటి మూడు బహుమతులకు ఏజెంట్లకు బోనస్ 7% & అమ్మకం చేయువారికి బోనస్ 3%

బోనస్ మొత్తం బహుమతి మొత్తంనుండి మినహాయింపబడును.

మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీ

దేశంలో ఫాసిజం తలదాచేప్రమాదం

గుంటూరు పౌరసన్మాన సభలో కేంద్రమంత్రి శ్రీ రఘునాథరెడ్డి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 25: దేశంలోని గుత్త పెట్టుబడిదారి పత్రికలు, బడాన్యాపారులు, సంస్థా కాంగ్రెసు, స్వతంత్ర, జన సంఘం వంటి మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు ఏకమైతే ఫాసిజానికిదారితీసే పరిణామాలు వస్తాయని కేంద్రపార్శ్వికాలిక అభివృద్ధి శాఖామంత్రి శ్రీ కె. వి.రఘునాథరెడ్డి హెచ్చరించారు.

నేడిక్కడ గుంటూరు పురపాలక సంఘం వారు తన గౌరవార్థం చేసిన పౌర సన్మాన సభలో శ్రీ రఘునాథరెడ్డి ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

శ్రీ రెడ్డి ఇంకా యిలా పేర్కొన్నారు. పైన పేర్కొన్న ప్రతీప శక్తులు విరసుకుపోయిన మితవాద అభివృద్ధి నిరోధకత్వానికి ప్రతిబింబం. ఈ శక్తులవల్ల దేశంలో ఫాసిస్టు దోరణులు ప్రబలుతాయి. బడుగు దేశంలో ఫాసిజం అభివృద్ధి చెందలేదని తలచటం పొరపాటు. బడుగు దేశంలో తలయెత్తే ఫాసిజం మరింత క్రూరంగా వుంటుంది. అభివృద్ధి చెందిన దేశాలలోని ఫాసిజంకంటే ఇది క్రూరంగా వుంటుంది. ఈ విషయం ఆఫ్రికా, ఆగ్నేయాసియా దేశాలలోని సంఘటనలద్వారా రుజువవుతున్నది. ఈ దేశాలలోని ఘటనలు మనకు తగిన గుణపాఠాలు. అందుచేత ఈ మితవాద అభివృద్ధి నిరోధక శక్తుల విషయంలో ఉదాసీన భావంతగదు. ఉదాసీన భావంతో వుంటే విపత్కర పరిణామాలు రాక తప్పదు. చరిత్ర గమనాన్ని వెడమార్గములో పెట్టిన వారమవుతాము.

పెట్టుబడిదారి వ్యవస్థ పరాకాష్ఠకు చేరిన దశలో మాత్రమే ఫాసిజం తలయెత్తుతుందని, భావించరాదు. లోగడ జర్మనీ, ఇటలీలకు అంతర్జాతీయంగా మార్కెట్టు లభించనందున యూపో ప్రపంచాన్నిరక్త పాతంలో ముంచినప్పుడు గత ప్రపంచ యుద్ధం సంభవించిన విషయం తెలిసినదే. పెట్టుబడిదారి వ్యవస్థ పరాకాష్ఠకు చేరినప్పుడు తీవ్రమైన సంక్షోభానికి గురికావడం తద్వారా మార్కెట్ల అన్వేషణలో పోటీ ఏర్పడి యుద్ధాలకు దారి తీయడం జరుగుతుంది.

కరాచి కాంగ్రెసు మొదలు అవడి కాంగ్రెసు వరకు కాంగ్రెసు పార్టీ ఆనేక సోషలిస్టు కార్యక్రమాలను ప్రకటించింది.

దేశ ప్రజలకు సోషలిజమే శ్రేయోవరక్త. అన్ని రంగాలలోను మార్పు రావడం అనివార్యం. గుత్త స్వామ్యాన్ని సంస్థా నాధీశులను సమరిస్తూ కాలం చెల్లిన పాత వ్యవస్థకు పద్ధతులకు మూడంగా కట్టుబడి వుండేవారంటే, కాలానుగుణమైన మార్పులకనుగుణ పాయే వారే ఉత్తమ నాయకులు కాగలరు.

బ్యాంకులను జాతీయం చేసినరాజభరణాలను రద్దు చేసిన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి అభినందనలు తెలపాలి.

ఈ సభకు మునిసిపల్ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య అధ్యక్షత వహించారు. కవుల్లర్ శ్రీ జి. కొండలరావు సన్మానపత్రం చదివారు.

అంతకు ముందు మంత్రి శ్రీ రఘునాథరెడ్డి కొత్తగా కట్టిన భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

—:o:—

సిద్ధిపేటలో ముక్కోణపు పోటీ

నలుగురు ఉపసంహరణ

హైదరాబాద్, అక్టోబరు 25: రాష్ట్ర శాసన సభకు సిద్ధిపేట నియోజక వర్గంనుంచి జరిగే ఉప ఎన్నికలో కొత్త కాంగ్రెస్, మితవాద కమ్యూనిస్టు పార్టీ, తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థుల మధ్యపోటీ జరుగుతుంది.

నామినేషన్‌లు దాఖలుచేసిన ఏడుగురిలోను నిన్న నలుగురు ఉపసంహరించుకొన్నారు. ఉపసంహరణకు నిన్న ఆఖరు రోజు.

(శ్రీ పి. వి. రాజేశ్వరరావు (కొ.కాం) శ్రీ గురవారెడ్డి (మి.క.) శ్రీ మదన్‌మోహన్ (తె. ప్ర) ఇప్పుడు రంగంలో వున్నారు.

కలకత్తాలో పోలీసు కాల్పులు: ముగ్గురి మృతి

కలకత్తా, అక్టోబరు 25: ఉత్తర కలకత్తాలో నిన్న నాలుగు చోట్ల పెట్రోలిన్ నూకలు బాంబులతో దాడి చేయగా పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో ముగ్గురు మరణించారు. మరి అయిదుగురు గాయపడ్డారు.

దుండగులు నాలుగు ఆర్. టి. సి. బస్సులను తగులబెట్టారు. ఒక ట్రామును తగులబెట్టడానికి ప్రయత్నించారు.

ఈ సంఘటనలలో ఉత్తర డివిజన్ పోలీసు డిప్యూటీ కమిషనర్, ఆయన కారు డ్రయివరు, మరొక పోలీసు గాయపడ్డారు.

"ప్రపంచ భద్రతని అలవర్చుకోవాలి"

సమితి సర్వప్రతినిధి సభలో ప్రధాన కార్యదర్శి ఉథాంట్ విజ్ఞప్తి

సమితి, (న్యూయార్క్) అక్టోబరు 25 : అగ్ర రాజ్యాలు ఆధిక్యతకై పోటాపోటీలుపడే రాజకీయాలకు స్వస్తిచెప్పి, ప్రపంచ భద్రతని విశ్వసామ్యైతాదృక్పథాన్ని అవలంబించాలని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఉద్ఘాటించారు.

సమితి రజతోత్సవ సర్వ ప్రతినిధి సమావేశంలో మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శి సమితిలో సభ్యదేశాలు ఒక కొత్త స్నేహ వాతావరణాన్ని నిర్మించుకోవాలి. దేశాల మధ్య ప్రజల మధ్య సిద్ధాంతాల మధ్యగల వైరవిభేదాలను ప్రతి తగాదాలను సిన్నగించి వీటికి అతీతమైన ఒక సౌభ్రాతృత్వ సంస్థగా రూపొందాలి. అటువంటి ఐక్యసంఘటనతో ఈ భూమండలం సమస్యలను ఉమ్మడిగా పరిష్కరించేటందుకు కృషి చేయాలి అని ఉద్బోధించారు.

పదిరోజులుగా జరుగుతున్న సమితి 26 వ వార్షికోత్సవాలకు నిన్న ఆఖరిరోజు.

ఉథాంట్ తమ ప్రసంగం కొనసాగిస్తూ కొన్ని దేశాలు సమితిని కేవలం తమ దేశ విధానాలను అమలు చేయించే పరికరంగా వాడుకోజూడటాన్ని తీవ్రంగా విమర్శించారు.

స్వార్థ పూరితమైన దేశీయ దృక్పథాలు విపరీతమైతే సమితి విఫలమైనది అనడం కూడా తేలికై పోయింది. సమితి ఎన్నో అనాంతరాలు వెదుర్కొంటూ సాధించిన విజయాలను ఉపేక్షిస్తున్నారు. కాని సమితి స్వస్థత చెందవలసిన అవసరం లేదు. అని ఉథాంట్ వివరించారు.

జయన తమ ఉపన్యాసంలో ఆయుధాల పోటీ కూడా ప్రస్తావించారు.

ఆయుధాల పోటీవల్ల ప్రమాదం; 200,000 మిలియన్ డాలర్లు సాలినా ఖర్చు. అనేవన్నీ బట్టి చూస్తే ఇది అన్నిటికన్నా భయంకర సత్యం. "శాస్త్రం, సాంకేతిక శాస్త్రం నీటివల్ల ఇతరత్రా కలిగే ముప్పులు ఈ ఆయుధాల పోటీ ప్రమాదంతో పోల్చి చెప్పటంలో ఏమీలేదు.

"ప్రజాభా, దరిద్రం, ఆహారం కొరత పట్టణ వ్యామోహం, సహజ వనరులను కలుషితం చేయటం ఇవన్నీ ఇప్పటికే తరణం మించిపోయిందేమోనన్నంత తొక్కువగా వున్నాయి. మనమంతా అధికతకై రాజకీయ వస్తాగాల మానవేయాలి. ఉమ్మడి బాధ్యతలను గుర్తించాలి. సమితికి విశ్వ ప్రతినిధిక వుండాలి. అనగా చైనాకి, రెండేసి ముక్కలైపోయి వున్న రాజ్యాలకి కూడా ఇందులో స్థానం వుండాలి. అన్ని దళలోను తమ ప్రమాణాను పెంచాలి. అంతర్జాతీయ ఆరాచకత్వాన్ని తొలగించాలి. న్యాయం సమాన్యం నీటిని అవలంబించాలి.

"మన భూమండల సమస్యలు అన్ని దృష్టంతోనే అండరూ కలసి విశ్వమానవ సుఖాంతులకై వెంట సైనిమ్యాలకతీతంగా పని చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఉథాంట్ తమ చెప్పిన మాటలు వాటికీయతగల పదాలుగా పోరించవచ్చును. కాని ప్రపంచం నేడు ఒక వాటికీయ పరాకాష్ఠను చేరింది. వాటికం విషాదాంతం కూడా అయ్యే ప్రమాదం వుంది. దాన్ని సుఖాంత చేయవలసిన ఉమ్మడి బాధ్యత వున్నది అని హెచ్చరించారు.

సమితి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉత్సవాలు ఆరంభం ప్రారంభించిన అక్టోబర్ 14 వ తేదీన మూడు అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరిగాయి. ఒకటి చైనాలో ఒకటి రష్యాలో, మరొకటి అమెరికాలో వున్న విశ్వాన్ని అయిన జ్ఞాపకం చేశారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం కూడా ప్రపంచంలో వున్న ఘోరస్థితిని పోల్చినటానికి ఇంతకన్నా వేరే నిదర్శనం ఏమి కావాలి ?

ఇక రజతోత్సవాల ముగింపు రోజువాడు మనం సమితి ఆదర్శాలు సిద్ధాంతాలు విస్మరించబడే ప్రమాదమున్నదన్న హెచ్చరికను చేసుకోవాలి. ఈ సంస్థ ఆవిర్భవించినప్పుడు ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా దానిపై పెట్టుకున్న ఆశలను పునరుద్ధరించవలసిన బాధ్యత మనపై వున్నది. అని ఆయన విజ్ఞప్తి చేశారు.

సమితికి థాయ్‌లాండ్ హామీ

ఆసియా రాజ్యాల బృందం తరపున ప్రసంగిస్తూ థాయ్‌లాండ్ సమితి ప్రణాళికను ఆ. చ. తప్పక అమలు చేయగలమని, సమితి కార్యక్రమాల అమలుకు సహకరించగలమని హామీ యిచ్చింది.

థాయిలాండు ఉప విదేశాంగ మంత్రి శ్రీ సాంగ కిట్టి కాచోరన్ మాట్లాడుతూ సమితి 26 వ వార్షికోత్సవాన్ని చాలా ఉత్కృష్టమైన ఆనందోత్సాహకరమైన వాతావరణంలో ప్రజలు వుండగా చేసుకుంటున్నామని పేర్కొన్నారు.

సమితి 26 వ వార్షికోత్సవం సందర్భంగా వెలువడిన తపాలా తోత్సవ సంచికను విడుదల చేయటంతో నిన్నటికి 10 రోజులుగా జరుగుతున్న సమితి రజతోత్సవాలు పూర్తి అయినాయి. ఈ జన్మ దిన రజతోత్సవ సంచికలో మూడు అంశాలపై మార్గదర్శకం కాగల వ్యాసావళి నాలుగున్నాయి. ఇందులో 55 పుటలున్నాయి. ఈ తాత్కిక,

ఇజ్రేల్ కు అమెరికా ఆయుధాల సప్లయి

"న్యూయార్క్ టైమ్స్" పత్రిక వెల్లడి

న్యూయార్క్, అక్టోబరు 25 : అమెరికా ఇజ్రేల్‌కు సుమారు 180 యుద్ధ టాంకులను, విమానాలను తుపాకులు, టాంకులను రవాణా చేయగల వాహనాలు, విమానాలలో మంచి భూమిపై లక్ష్యాల మీద ప్రయోగించటానికి ఉపయోగించే రాకెట్‌లు మున్నగునవి సప్లయి చేయటానికి అంగీకరించినట్లు న్యూయార్క్ టైమ్స్ పత్రిక ప్రచురించింది.

500 మిలియన్ డాలర్ల అంగీకారం క్రింద అమెరికా ఇజ్రేల్‌కు ఎం—60, ఎం—48 పాటన్ టాంకులను సరికొత్త వాటిని ఒకసారి వాడిన వాటినికూడా సప్లయి చేయగలదని అమెరికా రక్షణ శాఖలోని అధికార వర్గాల వారు వెల్లడి చేశారు.

ఖచ్చితంగా ఎంత అప్పరం క్రింద 18,ఎఫ్—4 ఫాంటమ్ యుద్ధ విమానాలను కూడా అమెరికా సరఫరా చేస్తుంది. ఈ ఆయుధాలను సప్లయి చేయడం ప్రారంభమైనవి కూడా.

పాయిన్ నెం టెల్ అవీవ్‌కు ఎఫ్—4 యుద్ధ విమానాలు అరంటిని అమెరికా సప్లయి చేసింది. మరో 12 సప్లయి కావున్నాయి. 175 ఎం.ఎం. తుపాకులను, పెద్ద సైజు శిక్షణలను కూడా అమెరికా సప్లయి చేస్తుంది.

టాంకులు మొదలైన యితర పరికరాలు కూడా త్వరగానే రవాణా అవుతాయి అని రక్షణ శాఖాధికారులు వెల్లడి చేశారు.

సమితి తలపెట్టిన అభివృద్ధి పథకాలు

ప్రోత్సహించటానికి పశ్చిమ జర్మనీ నిర్ణయం

న్యూయార్క్, అక్టోబరు 25 : 1970 నుంచి 80 సంవత్సరం దాకా గల దశాబ్ది కాలంలో ప్రపంచ దేశాల అభివృద్ధికి సంబంధించి సమితి, రూపొందించిన కార్యక్రమంలో పాల్గొని ఆర్థిక సాంఘిక ప్రగతికి దోహదం చేసేటందుకు ప్రపంచంలోని సంపన్న దేశాలలో ఒకటైన పశ్చిమ జర్మనీ అంగీకరించింది.

ఈ కార్యక్రమంలో ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలన్నీ కూడా తమ మొత్తపు ఉత్పత్తులలో ఒక శాతాన్ని ఇచ్చుటకు జేశాలుగాను చేర్చితే అందజేయాలని సమితి ఆదేశించింది. అయితే పశ్చిమ జర్మనీ మరిన్ని సభ్యరాష్ట్రాలు కాదు. కాని ఈ లక్ష్యశుద్ధితో పని చేస్తున్న అయిదు ప్రపంచ దేశాలలోనే అది ఒకటి.

సమితి తలపెట్టిన ద్వితీయ దశాబ్ద అభివృద్ధి పథకంలోని కార్యక్రమాలలో పాల్గొనేటందుకు సంసిద్ధంగా వున్నామని, సమితి కార్యదర్శికి పశ్చిమ జర్మనీనుంచి సమితి సమావేశాలకు హాజరవుతున్న పరిశీలక బృందం నాయకుడు తెలియజేశారు.

కాశ్మీరునుండి సైన్యాల ఉపసంహరించం

జగ్జీవన్‌రామ్ స్పష్టీకరణ : భారత్‌లో కాశ్మీరు చేరిక తిరుగులేనిదని ప్రకటన

బెంగుళూరు, అక్టోబరు 25

కాశ్మీరునుండి భారతి సైన్యాన్ని ఉపసంహరించటం జరుగదని రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేడిచ్చిన స్పష్టంచేశారు. దేశంలోని యితర రాష్ట్రాలవలెనే కాశ్మీరుగూడా భారత్‌లో పూర్తిగా లీనమైనదనీ, యీ విలీనం తిరుగులేనిదనీ ఆయన పేర్కొన్నారు.

సమితిలో పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యా ఖాన్ చేసిన ప్రసంగం గూర్చి నేడు జరిగిన రక్షణశాఖ పార్లమెంటు సలహా సంప్రదింపుల సంఘం సమావేశంలో పలువురు సభ్యులు ప్రస్తావించగా రక్షణ మంత్రి పై ప్రకటన చేశారు.

భారత సరిహద్దు పరిస్థితి గురించి, పాకిస్తాన్‌కు అమెరికా విమానాలు యితర సైనిక సామగ్రిని సరఫరా చేస్తున్నదుస్థితిను రష్యా చైనా యితర దేశాల నుండి పాకిస్తాన్ రక్షణ సామగ్రిని సంపాదిస్తున్న దృష్ట్యా, భారత రక్షణ సన్నద్ధతపైనను నేడు పార్లమెంటరీ సలహా సంప్రదింపుల సంఘం చర్చ జరిపింది.

పాకిస్తాన్‌లో పెరిగిపోతున్న ఆయుధాల నిల్వల పట్ల సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

పాకిస్తాన్ జరపుతున్న ఆయుధాల సేకరణపై భారత్ ఎప్పటికప్పుడు మదింపు జరుపుతున్నదని రక్షణ మంత్రి అన్నారు. అట్లాగే పాక్ బెదరను ఎదుర్కొనటానికై తీసుకోబడుతున్న చర్యలను గూర్చి కూడా ప్రభుత్వం ఎప్పటికప్పుడు శ్రద్ధ వహిస్తున్నది. రక్షణ సామగ్రి విషయంలో భారత్‌నుస్వయం సమృద్ధి చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని రక్షణ మంత్రి స్పష్టం చేశారు.

నేటి సమావేశంలో సహాయ మంత్రి శ్రీ పి. సి. సేతీ, శ్రీ ఎస్. ఎస్. నహీదా కూడా పాల్గొన్నారు.

చర్చలలో శ్రీయుతులు రామ్‌సుభాగ్ సింగ్, ఎన్. జి. రంగా, నాథ్‌పాయ్, ఎన్.జి. గోరే, ఎ. పి. జైన్, తోచేమ్ ఆల్వా, మేజర్ రంజిత్‌సింగ్, శ్రీమతి శారదా ముఖర్జీలు పాల్గొన్నారు.

1965లో పాకిస్తాన్ భారత్‌పై యుద్ధం ప్రారంభించకముందు అనేక సంవత్సరాలుగా పాకిస్తాన్ తన సైనికశక్తిని పెంపు చేసుకొన్నదనీ, భారత్‌పై యుద్ధానికి ఇటువంటి చర్య గైకొన్నదనీ సమావేశంలో తెలియజేయబడినది.

అమెరికా సహాయ కార్యక్రమం క్రింద పాకిస్తాన్‌కు సామగ్రి అందిన తరువాత1965 కల్లా పాకిస్తాన్ తన సైనిక శక్తిని బాగా పెంపొందించుకొని వైమానిక శక్తిని పెంచుకున్నదనీ, అధునికమైన టాంకులనూ, భారీ ఫిరంగులను యితర ఆయుధాలను సంపాదించుకున్నదనీ తెలిపారు. 1965 తరువాత తన బలం పెంపొందించుకొనటానికై పాకిస్తాన్ ఎక్కడ వీలుంటే అక్కడి నుండి ఆయుధాలను సంపాదించుకున్నది అని కూడా తెలిపారు.

భారతదేశపు రక్షణ సన్నద్ధను గురించి రక్షణ మంత్రి తెలుపుతూ 1962 యుద్ధం తరువాత ప్రారంభమైన సైనిక సామగ్రి సంతరించుకునే కార్యక్రమం యిప్పుడు పూర్తి అయింది. పాతరకం విమానాలను క్రమంగా తీసివేస్తున్నారు. భారత వైమానిక దళానికి ఆధునిక విమానాలు అభ్యమైనాయి అని శ్రీ జగ్జీవన్‌రాం తెలిపారు.

సిగ్నల్ పరికరాలను పెంపొందించే కార్యక్రమం గూడా ప్రభుత్వం చేపట్టింది. క్షిపణి కార్యక్రమాన్ని పటిష్టం చేశారు. సరిహద్దులో ఆధునిక పరికరాలుగల సమగ్రమైన రక్షణ దళాన్ని ఏర్పాటు చేసే కార్యక్రమం పూర్తి అయింది.

ఉత్పత్తి పెంపుదలకు గూడా పరిశీలన కార్యక్రమం పూర్తి చేశారు. ఈ రంగంలో గైకొన్న చర్యలవలన ఆర్థిక పరిస్థితి మెరుగు పడటమేగాక, రక్షణ రంగం గూడా పటిష్టం కాగలదు. ఈ చర్యలలో పౌర రంగంలో ప్రేలుడు పదార్థాలు ఉత్పత్తి చేయటం, ఎలెక్ట్రానిక్స్ మొదలైన పరికరాల ఉత్పత్తికి పారిశ్రామికస్థావరం ఏర్పాటు చేయటం, రక్షణ పరికోధనకు సహాయం చేయటం మొదలైనవిగలవని రక్షణ మంత్రి తెలిపారు.

రక్షణ దళాలకు దేశీయమైన ఆయుధాలు పరికరాలు సరఫరా చేయటం ద్వారా చెప్పుకోదగినంత మేరకు స్వయం సమృద్ధి సాధించగలిగినట్లు మంత్రి తెలిపారు. గత ఆరుదు సంవత్సరాలలోను చెప్పుకోదగినంత మేరకు మన రక్షణ పరిశోధన కార్యక్రమం అభివృద్ధి చెందింది. 1965—66సంవత్సరాలతో పోలిస్తే 1970—71 రోరక్షణ పరికోధనా కార్యక్రమానికి రెట్టింపు ఖర్చు పెట్టినట్లు ఇది 1975 నాటికి ప్రస్తుత స్థాయికన్నా రెండురెంట్లు పెరుగుతుందనీ ఆయన తెలిపారు.

కొత్తగా ఏర్పాటు చేస్తున్న కర్మాగారాలలో బెంగుళూరులోని హెలికాప్టర్ కర్మాగారం, లక్నోలో విమానాల కర్మాగారం, ఒక రాకెట్‌ల ఫ్యాక్టరీ, మోటారు శకటాల కర్మాగారం, ఎలెక్ట్రానిక్స్ కర్మాగారం వున్నట్లు తెలిపారు.

బెంగుళూరు, అక్టోబరు 25 : మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించటానికై తాము త్వరలో వీరి సంఘం ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటుచేయనున్నట్లు రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నిన్న ఇచ్చట ప్రకటించారు.

రాష్ట్రపతి కొత్త కాంగ్రెసు కార్యాలయంలో మాజీ సైనికుల సంఘంవారు ఆయనకు ఒక వినతి పత్రం సమర్పించినప్పుడు శ్రీ రామ్ ఈ హామీ యిచ్చారు.

రక్షణ మంత్రి నిన్న దక్షిణ మండలి సైనిక కేంద్రాలన్ని, భారత్ ఎలెక్ట్రానిక్స్ సంస్థను సందర్శించారు.

మాంఫీర్‌లో దుర్ఘటన

మాంఫీర్, అక్టోబర్ 25 : ఇక్కడ ఒక కుక్కకు పిచ్చెత్తి 185 మందిని కరచి పారిపోయింది. ఈ పిచ్చికుక్కకోసం ఊరంతా తెగగాలించారు. కాని దానిజాడలేదు. ఇట్లా అదృశ్యమైపోయేలోగా ఆ శునకం 185 మందిని కరచింది అని ఆసుపత్రికి వచ్చిన వారి సంఖ్యను బట్టి తెలుస్తోంది. కుక్క కాటుకు గురియైనవారిలో చాలామంది అధికారులున్నారు.

ఆసుపత్రిలో ఇంతమందికి ఇన్ఫటానికి కుక్కకాటు ఇంజక్షన్‌లు లేవు ఇది పెద్ద సమస్యగా పరిణమించింది.

పశ్చిమబెంగాల్‌లో నక్సలైట్లచే ప్రజాన్యాయస్థానాలు ఏర్పాటు

మాంఫీర్, అక్టోబర్ 25 : ప్రజా వ్యతిరేక చర్యలలో పాల్గొన్న వారిని శిక్షించటానికై పశ్చిమ బెంగాల్‌లో కొన్నిచోట్ల నక్సలైట్లు ప్రజాన్యాయ స్థానాలను ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది.

ఇటువంటి న్యాయస్థానాలలో జాటి 12 మంది రైతులు, ఉద్యోగులు, గ్రామాధికారులపై విధించిన మరణదండన శిక్షను వారికి కోస్తున్నట్లు తెలపబడినప్పుడు ఈ న్యాయస్థానాల విషయం బయట పడింది. గత మూడు రోజులుగా వీరికి ప్రభుత్వం వినియోగించే కార్లలో శిక్షల కాగితాలు అందుతున్నాయి.

ఈ నిందితులను నక్సలైట్ల ప్రాబల్యం గల పరిజఘుల్ అంబల్‌లో ఉరితీయనున్నట్లు గూడ ఆ లేఖలలో పేర్కొనబడినది.

సూపర్ సర్ఫ్ తో ఒక్కసారి ఉతికితే, ఇంకే ఇతర పౌడరుతో ఉతికిన దాని కన్న ఎక్కువ తెల్లదనం వస్తుంది

ఈ పరీక్ష చేసి చూడండి

రెండు సమంగా మాసిన బట్టలు తీసుకోండి. ఒకదానిని ఏ పౌడరింగ్ పౌడరుతోనైన ఉతకండి.

ఇప్పుడు రెండో బట్టను సూపర్ సర్ఫ్‌తో ఉతకండి. (అవసరాన్ని బట్టి కొంత 3 రెట్లు సూపర్ సర్ఫ్ వాడండి)

సూపర్ సర్ఫ్ తో ఉతికిన బట్టలు, దానికి పోటీగా ఉన్న సాటి ఉత్తమ ఉత్పత్తులతో ఉతికిన బట్టల కన్న, విశేషంగా ఎక్కువ తెల్లదనం కలిగి ఉంటాయని విస్తారమైన లేబొరేటరీ పరిశోధనలు మళ్ళీ మళ్ళీ నిరూపించాయి. ఇతరులను కన్నెర్ర కలిగించే తెల్లదనం సూపర్ సర్ఫ్ మీ బట్టలు కిస్తుంది. రెండో రకం వాటితో తృప్తి పడకండి. భారతదేశంలో ప్రముఖ బ్రాండ్ — సూపర్ సర్ఫ్ కోసం అడగండి.

సూపర్ సర్ఫ్ అన్నిటి కంటే అమిత తెల్లగా ఉతుకుతుంది

(మరే ఇతర తెలుపుచేసే సాధనం చేర్చక్కర్లేదు)

లింటాస్—SU. 98-145 TL

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

ద. ఆఫ్రికాకు బ్రిటిష్ ఆయుధాల సప్లై

హీత్‌తో శ్రీమతి గాంధీ చర్చలు

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 25 : బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ ఎడ్వర్డ్ హీత్, భారత్, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధిని నిన్న ఇక్కడ ఆమె బసచేస్తున్న హోటల్‌లో కలుసుకుని ముఖ్యంగా దక్షిణాఫ్రికాకు బ్రిటిష్ ఆయుధాల విక్రయం గూర్చి చర్చించారు.

నాయకు లిరువురు సుమారు అరగంట సేపు సమాలోచనలు జరిపారు. పశ్చిమాసియా పరిణామాలను గూర్చి, బ్రిటిష్ పౌండ్లు కలిగి, తూర్పు ఆఫ్రికానుంచి వలస వస్తున్న భారతీయుల సమస్య గూర్చి కూడా వారు చర్చించారు.

ఆయుధాల విక్రయానికి సంబంధించి నంతవరకు, దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతి వివక్షణ విధానంతో దానికి ఎలాంటి ప్రమేయం లేదనీ, జాతి వివక్షణ విధానాన్ని బ్రిటన్ వ్యతిరేకిస్తున్నదనీ, సైమన్‌స్టన్ ఒప్పందం ప్రాతిపదికగాను ఆ ప్రాంతంలో, ప్రత్యేకించి దక్షిణ హిందూ మహాసముద్ర ప్రాంతంలో బ్రిటన్ ప్రయోజనాల దృష్ట్యాను ఆయుధాల విక్రయం తల పెట్టడం జరిగిందనీ శ్రీ హీత్ చెప్పినట్లు తెలిసింది.

ఈ విషయమై బ్రిటిష్ మంత్రివర్గం ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని కూడా ఆమె చెప్పారు.

శ్రీ హీత్ వివరించారు.

బ్రిటిష్ ఆయుధాల విక్రయంవల్ల ఆఫ్రికాలోని ఇరుగుపొరుగు రాజ్యాలకు కలుగుతున్న భయాందోళనలను శ్రీమతి గాంధి, శ్రీ హీత్‌కు వివరించినట్లు తెలిసింది. బ్రిటన్ నిర్ణయం దక్షిణాఫ్రికాకు గౌరవప్రదం కాగలదని కూడా ఆమె చెప్పారు.

ఉత్తర భారతంలో ముస్లింలీగ్ విస్తరణ

ఉత్తర ప్రదేశ్ మితవాద కమ్యూనిస్టుపార్టీ ఆందోళన

లక్నో, అక్టోబరు 25 : ఉత్తర భారత దేశంలో ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో ముస్లింలీగును విస్తరింప చేయటం పట్ల యిచ్చట సమావేశం జరుపుతున్న ఉత్తరప్రదేశ్ మితవాద కమ్యూనిస్టు పార్టీ నిన్న తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చింది.

ఉత్తరభారత్‌లోనూ దేశంలోని యితర ప్రాంతాలలోను ఉన్న సమామ్మదీయులకు రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ మండలి స్నేహపూరితమైన హెచ్చరిక చేస్తూ సుతత్వ శక్తులతో చేతులు కలుపవలదని కోరింది.

భాష విషయంలోనూ, ఉద్యోగాల విషయంలోనూ మహమ్మదీయుల కోర్కెలు సమంజసమైనవే అయినప్పటికీ ముస్లింలీగును పునరుద్ధరింప చేయటం వారి సమస్యలకు పరిష్కారం కాజాలదని కూడా కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర మండలి పేర్కొన్నది. ముస్లింలు జాతీయ జీవితంలో భాగస్వామ్యం వహించి సాంఘిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కూడా కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తిచేసింది.

ఎస్. వి. డి. పై విమర్శ

ఉత్తరప్రదేశ్‌లో ఏర్పడిన సంయుక్త విధాయక్ దల్‌ను రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ మండలి నిశితంగా విమర్శిస్తూ కొంత మంది మతవాద అభివృద్ధి విరోధకులు, మతశక్తుల గుంపు యీ సంయుక్త విధాయక్ దల్ అని నిరసించింది.

సంయుక్త సోషలిస్టు పార్టీ వంటి పార్టీ కూడా యీ దల్‌లో చేరటం పట్ల రాష్ట్ర మండలి విచారం వ్యక్తం చేస్తూ ఆ పార్టీ కార్యకర్తలు నాయకులపై తిరుగుబాటు

యు. పి. లో దళ్ పతనం తప్పదు

జగ్జీవన్‌రామ్ జోస్యం

బెంగుళూరు, అక్టోబరు 25 : ఉత్తర ప్రదేశ్‌లో సంస్థా కాంగ్రెసు, జనసంఘం, స్వతంత్ర పార్టీల కూటమికి కేరళ ఎన్నికలలో పట్టిన గతే పడుతుందని కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రాం నిన్న యిచ్చట జోస్యం చెప్పారు.

తమ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ యు. పి. లో కొత్త కాంగ్రెసుకు ఎదురు దెబ్బ తగిలిందని కొత్త కాంగ్రెసు వారు చెబుతున్న మాటలతో తాము ఏకీభవించటం లేదని స్పష్టం చేశారు.

ఇటీవలి పరిణామాల వలన ఏయే శక్తులు ఒక కూటమిగా చేరగలవో తేలిపోయింది. రాష్ట్రాలలోను కేంద్రంలోను అభివృద్ధి నిరోధకులు కూటమిగా చేరితే, దానివలన ప్రగతి శక్తులు వేరొక కూటమిగా చేరటానికి వీలు కలుగుతుంది అని ఆయనవివరించారు

పి.యస్.పి. చర్చలు

శ్రీ జగ్జీవన్‌రాం విలేఖరులతో ప్రసంగిస్తూ కొత్త కాంగ్రెసు, పి. ఎస్. పి. పార్టీల మధ్య అర్థవంతమైన చర్చలు జరుగటానికై ఒక తేది నిర్ణయించవలసిందిగా తాము ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. జి. గోరేను కోరగలమని కూడా కొత్తకాంగ్రెసు అధ్యక్షుడు తెలిపారు.

బీహార్‌లోఏమి జరుగుతుందని ఒకవిలేఖరి

సౌందర్యము మరియు తాజాదనపు భావన...సింథాల్ సబ్బుతో

మీ కోసము...అపూర్వమైన సౌందర్యము, రోజంతా తాజాదనము...
రెండు విధములుగా పనిచేసే సింథాల్ సబ్బుతో. సింథాల్‌లో ప్రపంచములో
కెల్ల ఎంతో బాగుగా పనిచేసే క్రిమినాశిని జి-11 (హెక్సాక్లోరోఫీన్) ఉంది.
జి-11 గల సింథాల్ మాత్రమే మిమ్మల్ని అందముగా తాజాగా ఉంచగలదు.
సింథాల్ నిజంగా దుర్గంధ నివారిణి సబ్బు